# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888




Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -109 | పేజీలు - 08 | వెల - 03/- | గురువారం 31 జూలై 2025


## వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున
# అవకాశాలు
## ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం





సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు

సీఎం చంద్రబాబు వరుస భేటీలు

సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం బిజీబిజీ

కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్ టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం

సింగపూర్ **జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనలో బిజీబిజీగా ఉంది. ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు.రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామనిమిగతాది 2లో...

## ఉగ్రవాదం వీడితేనే
# పాక్‌కు సింధుజలాలు

◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్

◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి

◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన

◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య



**జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్

ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు

ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా



2లో.



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'

నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్

నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16

ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.మిగతాది 2లో...

## భారత్‌పై 25 శాతం
# సుంకాలు

ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్

అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్

మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి

**జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మిగతాది 2లో...



## ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయండి

సింగపూర్ లో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను సందర్శించిన మంత్రి నారా లోకేశ్

వరుస భేటీలతో నారా లోకేశ్ ఫుల్ బిజీ

పలు టెక్ కంపెనీల ప్రముఖులతో సమావేశాలు



2లో.



## 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో

సిట్ అధికారులు సోదాలు

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు

## భారత్‌కు సునామీ ముప్పు లేదు..

భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ



2లో.

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**

**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**

**జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్‌స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది.
ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజి తరువాయి)
నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.
ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.
పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి.
ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# టెక్ దిగ్గజాలతో బాబు బిజి బిజీ

(మొదటి పేజి తరువాయి)
కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు.
వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖత వ్యక్తం చేశారు.పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు.ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు.
దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు.

# భారత్‌పై 25 శాతం సుంకాలు

(మొదటి పేజి తరువాయి)
రష్యా నుంచి భారత్ సైనిక ఉత్పత్తులను, ముఖ్యంగా చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటోందని ఆయన తెలిపారు. వాటిపై పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.
అమెరికా విధించిన గడువు మేరకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదని ఆయన తెలిపారు. ఈ కారణంగా సుంకాన్ని విధించినట్లు వెల్లడించారు.
అయితే, ఆగస్టు 1 వరకు చర్చల్లో ఫలితం తేలకుంటే సుంకాన్ని విధిస్తానని ప్రకటించిన ట్రంప్, గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని మార్చుకొని సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. భారత్ రష్యాతో స్నేహ సంబంధాలు కొనసాగించడం, కొన్ని రోజులుగా రష్యా నుంచి ముడి చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

(మొదటి పేజి తరువాయి)
అత్యంత శక్తిమంతమైన అబ్జర్వేషన్ శాటిలైట్ నైసార్ ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఈ ఉపగ్రహం బరువు 2,393 కిలోలు. నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్. ఇందులో ఉండే రెండు భారీ డిష్ ల వంటి నిర్మాణాలు భూమిపైకి మైక్రోవేవ్, రేడియో వేవ్ సంకేతాలు పంపుతాయి. ఆ సంకేతాలు భూమిని తాకి పరావర్తనం చెంది తిరిగి శాటిలైట్ ను చేరతాయి. నైసార్ లోని సాంకేతిక వ్యవస్థలు ఆ సంకేతాలను విశ్లేషించి చిత్రాలుగా రూపొందిస్తాయి. ప్రకృతి విపత్తులను ఇది ముందుగానే అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుందని భావిస్తున్నారు. ఇస్రో అత్యంత చవకగా రాకెట్ ప్రయోగాలు చేపట్టడం గమనించిన నాసా... ఈ ఉపగ్రహ ప్రయోగం కోసం ఇస్రోతో జట్టుకట్టింది.

# ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయండి



సింగపూర్ **జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ బృందం సింగపూర్ సెసిల్ స్ట్రీట్ లోని మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను సందర్శించింది. అక్కడ ఏఐ గోస్టోర్ లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ, ఎఫ్ఎస్ఐ, తయారీ, వినియోగదారు పరిశ్రమల్లో ఏఐ వినియోగ దృశ్యాలను నారా లోకేశ్, ఏపీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రత్యేకతలను వివరిస్తూ... వ్యాపారులు, వినియోగదారులు, ప్రేక్షకుల కోసం సంయుక్తంగా రిటైల్, ఎడ్యుకేషన్ మద్దతును అందించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్‌లు, పరిశ్రమ పరిష్కారాలను ఊహించడం, ఆవిష్కరణల వర్క్‌షాప్‌లు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్‌లు, క్లయింట్ల డిజిటల్ పరివర్తన మార్గాలపై దృష్టి సారించడం వరకు ఇక్కడ తమసేవలు విస్తరించినట్లు చెప్పారు. ముఖ్యంగా ఈ కేంద్రాలను ఐబీఎం, డెల్ వంటి కీలకమైన మైక్రోసాఫ్ట్ కస్టమర్లు, ప్రభుత్వ రంగ సంస్థలు టెక్నాలజీ ఇంటిగ్రేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ఐబీఎం-మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రత్యేకంగా క్లయింట్‌లకు అజ్యూర్, కోపైలట్ వంటి సాంకేతికతలను ఉపయోగించి ఏఐ ఆధారిత వ్యాపార పరిష్కారాలను చూపడంలో సహకరిస్తుందని చెప్పారు. అనంతరం ఎక్స్‌పీరియన్స్ సెంటర్ చాంబర్ లో మైక్రోసాఫ్ట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, లీగల్ అఫైర్స్ హెడ్ జాస్మిన్ బేగం, సీటీఓ మార్క్ సౌజాలతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.

**క్వాంటమ్ వ్యాలీలో హ్యాకథాన్ నిర్వహించండి**
ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్/టెక్నాలజీ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. భారతదేశంలోని అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణుల సమూహాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి, అమెరికాలోని భారతీయ ఐటీ శ్రామిక శక్తిలో 25 శాతం కంటే ఎక్కువ మంది తెలుగు సమాజం నుండి వచ్చారు.
అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్‌లో అజ్యూర్ ఓపెన్‌ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించడానికి మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యాన 2026లో హ్యాకథాన్‌ను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపిలోని టాలెంట్ పూల్ ను ఉపయోగించుకోవాలని సూచించారు.

**ఇన్ఫినియన్ సెమీకండక్టర్స్ యూనిట్ సందర్శన**
అనంతరం మంత్రి లోకేష్ బృందం ఇన్ఫినియన్ సెమీ కండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను సందర్శించింది. ఈ సందర్భంగా ఇన్ఫియన్ ప్రెసిడెంట్ %ഀ% ఎండి సిఎస్ చువాతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎపిలో ఈఎంసిలు లేదా పారిశ్రామిక పార్కులలో సెమీ కండక్టర్స్ తయారీ (బ్యాక్ ఎండ్/ అసెంబ్లింగ్, టెస్టింగ్)కి అనుబంధంగా ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. పవర్ మాడ్యూల్స్, ఇన్వర్టర్లు, బీఎంఎస్ వ్యవస్థలను రూపొందించడానికి స్థానిక ఈవీ పర్యావరణ వ్యవస్థ ప్రధాన సంస్థలతో భాగస్వామ్యం వహించాలని సూచించారు. ఇంజనీర్లు, టెక్నీషియన్ల శిక్షణ కోసం సెమీ కండక్టర్ స్కిల్ అకాడమీ ఏర్పాటుచేయ్యడానికి ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

**ఐవీపీ సెమీ ఫౌండర్ రాజా మాణిక్కంతో మంత్రి లోకేశ్ భేటీ**
ఐవీపీ సెమీ ఫౌండర్ రాజా మాణిక్కంతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ షాంగ్రీలా హెూటల్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ పరికరాల తయారీ కేంద్రం లేదా చిప్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు రాష్ట్ర పారిశ్రామిక క్లస్టర్‌లలో అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రాజా మాణిక్కం తెలిపారు.

**డీటీడీఎస్ సీఈఓ చక్రవర్తితో భేటీ**
డీటీడీఎస్ గ్రూప్ సీఈవో బీఎస్ చక్రవర్తితో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. డీటీడీఎస్ పర్యావరణ వ్యవస్థ నిర్మాణ నైపుణ్యాన్ని ఉపయోగించి పరికరాల తయారీకి ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో ప్రాంతీయ సహకారాన్ని గుర్తించి తమిళనాడుతోపాటు ఏపీ సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు.

**క్యాపిటాల్యాండ్ సీఈఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి లోకేశ్ భేటీ**
క్యాపిటాల్యాండ్ ఇన్వెస్టిమెంట్స్ (సీఎల్ఐ) సీఈఓ సంజీవ్ దాస్ గుప్తాతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... సీఎల్ఐ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తిమంతం చేయవచ్చని చెప్పారు.
సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఐటీ/సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు / పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయండి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీనిపై సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ... ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

శంషాబాద్ **జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు.కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి.
ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



హైదరాబాద్, **జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణలో మార్పులు




అమరావతి, **జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)** ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణలో మార్పులు చోటుచేసుకో బోతున్నాయి. ఈ మేరకు కీలక సంస్కరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకు అనుసరిస్తోన్న విధానంలో ఏపీపీఎస్సీ మార్పు చేసింది. పరీక్షార్థుల సంఖ్య 25 వేలు మించినప్పుడు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించే విధానాన్ని రద్దు చేసింది. ఉద్యోగాల ఖాళీల సంఖ్య కంటే అభ్యర్థుల సంఖ్య 200 రెట్లు- మించినపుడే ఇకపై స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఏపీపీఎస్సీ చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో వేగంగా ఉద్యోగాల నియామక పక్రియ చేపట్టేందుకు ఏపీపీఎస్సీకి వెసులుబాటు- కలగనుంది. ప్రతి ఉద్యోగానికి ప్రిలిమ్స్, మెయిన్స్ రెండు పరీక్షలు రాయాల్సిన అవసరం ఉండదు. తక్కువ సమయంలో ఎక్కువ ఉద్యోగ నియామకాలు చేసే అవకాశం నియామక సంస్థకు లభిస్తుంది. నూతన విధానంతో నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది.

ప్రజా రిపబ్లిక్

గురువారం 31 జూలై 2025

## సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి సహాయపడాలి

### బి డాక్టర్ శంకర్ శర్మ

**కర్నూలు ప్రతినిధి జూలై 30(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న బీసీ హాస్టల్ కు డాక్టర్ శంకర్ శర్మ ఫ్యాన్లను పంపిణీ చేశారు. బీసీ హాస్టల్ వార్డెన్ రమేష్ డాక్టర్.శంకర్ శర్మ ను కలిసి హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన డాక్టర్.శంకర్ శర్మ గాయత్రీ ఎస్టేట్ లోని సాయి గురుదత్త పాలిక్లినిక్ లో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే సీలింగ్ ఫ్యాన్లను వార్డెన్ రమేష్ కు అందించారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ధనవంతులు పేదవారికి సహాయం చేయాడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వెనుక బడిన రాష్ట్రంలో దాతలు సహాయం చేయాలని ముఖ్యమంత్రి సైతం సూచించడం జరిగిందిని శంకర్ శర్మ పేర్కొన్నారు. తెలిపారు. జపాన్ దేశంలో ఒకరికొకరు సహాయం చేసుకుంటారని అందువల్లే వారికి ఆయుషూ ఎక్కువగా ఉంటుందన్నారు. ఏదైనా ఒక వస్తువు కొన్నప్పుడు కన్న ఇతరులకు ఇచ్చినప్పుడే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. పేదలకు సహాయం చేయడం వల్ల ఎవరు పేదవారు కాదన్నారు. విద్యార్థులకు నేడు సహాయం చేయడం వల్ల భవిష్యత్తులో వారు ఇతరులకు సహాయం చేస్తారని తెలిపారు.

# అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలి

### పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**కర్నూలు, ప్రతినిధి జూలై 30:- (రిపబ్లిక్ న్యూస్)**

అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్న క్యాంటీన్ సిబ్బందిని ఆదేశించారు.. బుధవారం స్థానిక పాత బస్ స్టాండ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు..ప్రతి రోజు భోజనం ఇక్కడే చేస్తారా? భోజనం ఏ విధంగా ఉంది. అని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ ప్రతి రోజు ఇక్కడే భోజనం చేస్తామని, భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అన్న క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎంతమంది భోజనం చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..అన్న క్యాంటీన్ లో మంచి భోజనం అందించడం తో పాటు శుభ్రత పాటించాలని, సకాలంలో భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్ లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కలెక్టర్ ముందుగా అన్న క్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు.. పూలు ఎక్కడి నుంచి తీసుకొచ్చి అమ్ముతారు?? ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తారా?? భోజనం రుచి ఏ విధంగా ఉంది ?? ఏమైనా పెన్షన్ వస్తుందా ?? అని కలెక్టర్ వారిని ఆరా తీశారు.. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్న క్యాంటీన్లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్ కి తెలిపారు.. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కలెక్టర్ పూల మార్కెట్ ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాప్ లు ఉన్నాయి?? మున్సిపాలిటీ వారు పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు?? అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..

జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11 న జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్

**కర్నూలు ప్రతినిధి జూలై 30 (రిపబ్లిక్ న్యూస్)**



ఆగస్టు 11 వ తేదీన కర్నూలు జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ను కర్నూలు లోని అవుట్డోర్ స్టేడియం ఉన్న యోగ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు కర్నూలు యోగ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ శెట్టి, ముని స్వాము లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక పోటీలను 8-10,10-12,12-14, 14-16,16-18,18-21, 21-25,25-30,30-35, 35-45,45 సంవత్సరాల పైబడిన వారికి బాల బాలికల స్త్రీ,పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు చివరి వారంలో వెస్ట్ గోదావరి జిల్లా వేదికగా జరగబోయే 50 వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్,జూనియర్, సీనియర్ బాలబాలికల విభాగంలో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు.ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 50 రూపాయల ప్రవేశస్తులతో నేరుగా హాజరు కావచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు 7732089440 ఫోన్ నెంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

# ఆధ్యాత్మిక ముసుగులో దుర్మార్గాలు

### బ్రహ్మకుమారి సంస్థపై ఆరోపణలు - బాధితుల ఫిర్యాదులు వెల్లువ

**కర్నూలు ప్రతినిధి జూలై 30(రిపబ్లిక్ న్యూస్)**



ఆధ్యాత్మిక సంస్థ ముసుగులో మహిళలపై లైంగిక వేధింపులు, మానసిక దాడులు, మోసపూరిత కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలతో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయంపై ఆగ్రహావేశాలు వెల్లివిరిశాయి. కర్నూలులో జరిగిన అవగాహన కార్యక్రమంలో నిరాకార శివ్ పరమాత్మ ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయ వ్యవస్థాపకురాలు మంజుల ఈ విషయాలను వెల్లడించారు. ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం, సంస్థకు చెందిన బ్రహ్మకుమారి మీరా, మైల రాధాకృష్ణలు ఆధ్యాత్మిక బోధనల పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తాము బాధితుల ఫోన్ కాల్స్, వీడియో ఆధారాలు సేకరించామని, కుట్టు మిషన్ పేరుతో మహిళలను మూడు నెలల పాటు బంధించినట్లు ఆరోపణలు వచ్చాయని చెప్పారు. వివాహ బంధాన్ని తుడిచిపెట్టేందుకు ప్రయత్నాలు, శివుడితో ఆడవారికి "వివాహాలు" జరిపించే నీతిస్వరూపాలను ఆమె తప్పుపట్టారు. మహిళలను ఇతర రాష్ట్రాలకు పంపిన ఘటనలపై కూడా తీవ్రంగా స్పందించారు. రాజవిహార్, అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో మీరా, రాధాకృష్ణలను ప్రశ్నించగా వారు స్పందించకపోవడంతో అనుమానాలు బలపడ్డాయని తెలిపారు.

**పోలీసు విచారణకు డిమాండ్**

పట్నం రాజేశ్వరి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఫెడరేషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక బాబాల ముసుగులో జరుగుతున్న దురాగతాలపై ప్రభుత్వాలు మౌనంగా ఉండకూడదని, డేరా బాబా, రాందేవ్ లాంటి ఉదాహరణలతో దేశంలో ఇప్పటికే అనేక ఘటనలు జరిగినాయని గుర్తుచేశారు.

బ్రహ్మకుమారి మీరా, మైల రాధాకృష్ణలపై నేరపూరిత చర్యలు తీసుకోవాలని, ఓం శాంతి కర్నూలు కేంద్రాన్ని మూసివేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలంటూ కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం



**కర్నూలు ప్రతినిధి జులై 30 (రిపబ్లిక్ న్యూస్):** స్టీఫెన్ హకింగ్ పారాస్పోర్ట్స్ అసోసియేషన్ మరియు జిల్లా స్పోర్ట్స్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈపోటీలను జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అందులో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈపోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేస్తామని తెలిపారు. స్టీఫెన్ హకింగ్ పారాస్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప మట్లాడుతూ దివ్యాంగులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకం సాధిస్తే కోట్ల రూపాయలు బహుమతిగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. దీనితో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారన్నారు.

## ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు ప్రతినిధి జులై30 (రిపబ్లిక్ న్యూస్)**




ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని, మేయర్ బి.వై. రామయ్య, మంత్రి టీజీ భరత్, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో 19 అంశాల అజెండాపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని కమిషనర్ వెల్లడించారు.

## ప్రభుత్వ పథకాల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలు

**సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి.**

**పథకాల పేరుతో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దు.**

**బ్యాంకు ఖాతాల ఓటిపిలు చెబితే మోసపోతారు.జాగ్రత్త!**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 30)**



ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మవడి వంటి పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం తెలిపారు. ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం. ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి. మీకు రూ.50 వేల రాయితీ' అంటూ ఆకర్షించి ఖాతాలను కొల్లగొడుతున్నారు.ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా పథకాల పేరుతో మొబైల్ కు వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఓటీపీలు చెబితే మోసపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.అపరిచిత లింకులను నమ్మవద్దు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల కోసం అధికారిక వెబ్సైట్లను మాత్రమే ఉపయోగించాలి. వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్వర్డ్లను ఎవరితోనూ పంచుకోవద్దు.అపరిచిత కాల్స్ వస్తే 1930 నంబరుకు కాల్ చేయాలి. అదేవిధంగా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి.ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి.ప్రభుత్వ పథకాల సమాచారం కోసం www.gov.in, nic.in లాంటి అధికారిక డొమైన్లను మాత్రమే ఉపయోగించాలి.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్

**ఏపి రాష్ట్ర విద్యార్థి విభాగం (ఎన్.ఎస్.యు.ఐ) అధ్యక్ష పదవి నుంచి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి గా పదోన్నతి నియామక ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ అధిష్టానం**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 29)**



యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్ ని అధిష్టానం నియమించినది. బుధవారం ఢిల్లీ నుండి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు చెందిన నాగమధు యాదవ్ ను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. నాగమధు యాదవ్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా నాకు జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారని నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్టానం పెద్దలు యువ నాయకులు రాహుల్ గాంధీ కి, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ కి, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ కి యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవురు కి, ఎపిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి కి ,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు యన్ రఘువీరా రెడ్డి కి, కొప్పుల రాజు కి, గిడుగు రుద్రరాజు కి మరియు జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి ఢిల్లీ స్థాయిలో మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానని నాగమధు యాదవ్ తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థి ఉద్యమ నేత ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు నుంచి యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నియామకం పొందిన సందర్భంగా నాగ మధు యాదవ్ కి కర్నూలు జిల్లా ఎన్ ఎస్ యు ఐ విభాగం అభినందనలు తెలియజేయు చున్నదని గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు నిర్వహించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం చాలా అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, విభజన హామీలు, నిరుద్యోగ, పరిశ్రమల ఏర్పాటుకై సమాజంలో పలు సమస్యలపై పోరాటాలకు సిద్ధం అవుతారని తెలిపారు. జాతీయస్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషకరమని తెలిపారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ తో పాదయాత్ర చేయడం సంతోషకరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల నాయకులు శ్రీనివాస్, సాయి కుమార్ యాదవ్ ,ధోని రాజు, మహేష్, విజయ్, నూర్ భాషా, రవి సుబ్బయ్య, జంబులయ్య, నవీన్, ప్రకాష్, తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ప్రతిష్టాత్మకమైన సిల్వర్ సెట్ కౌన్సెలింగ్

### రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు .

**కర్నూలు ప్రతినిధి జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**




రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన సిల్వర్ సెట్ కౌన్సెలింగ్ బుధవారం క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ కళాశాల అంటే ఒక బ్రాండ్ అని ఇక్కడ చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాస్ మాటాడుతూ ఇక్కడ సీటు పొందిన విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని విద్యాలయానికి, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సిల్వర్ సెట్ లో రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని జాహ్నవికి రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ సీట్ అలార్ట్ మెంట్ అర్హత పత్రం అందజేశారు. సెట్ కన్వీనర్ డాక్టర్ వాయిజ్ మాట్లాడుతూ మొదటి రోజు 120 మంది కౌన్సిలింగ్ కి హాజరయ్యారని, ఒక్క సీటుకు ముగ్గురు చొప్పున కౌన్సెలింగ్ కు పిలిచామని దాంట్లో బిఎ హిస్టరీలో 22 సీట్లకు 22 మందికి సీట్లు కేటాయించామని, ఎకనామిక్స్ లో 22 సీట్లకు 22 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించా మన్నారు. నిర్ణీత గడువులో కౌన్సిలింగ్ వచ్చిన వారికే సీట్లు కేటాయిస్తామని రానివారికి ఉండవని ఆయన స్పష్టం చేశారు. నేడు బిఎస్సి గ్రూప్స్ కి కౌన్సిలింగ్ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు ఎల్లా కృష్ణ, ఫామీదబేగం , ఓబులేసు, రాజశేఖర్, నాగన్న, నరేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు .

# సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 2 న కలెక్టరేట్ ఎదుట ధర్నా - ఫ్యాప్టో

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 30)**
రాష్ట్రం లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ఫ్యాప్టో ఆగస్టు 2 వ తేదీ అన్ని జిల్లాల కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగా నేటి సాయంత్రం కర్నూలు నగరంలో సలాం ఖాన్ భవనం యందు కర్నూలు జిల్లా ఫ్యాప్టో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇంచార్జి కాకి ప్రకాష్ రావు, ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.హృదయ రాజు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశం లో కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వం అధికారం లో వచ్చి సంవత్సరం దాటిన ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాల పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కొత్తగా ప్రమోషన్ మరియు బదలీ పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలలు గా జీతాలు లేవు. ఈ విషయం లో చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన వారిలో నిర్లక్ష్యం గా ఉన్నారు. ఈ నిర్లక్ష్యం పోవాలి అంటే




జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. హృదయ రాజు గారు మాట్లాడుతూ బోధన కు సమయం ఇవ్వకుండా బోధనేతర కార్యక్రమం లకు ప్రాధాన్యత ఇచ్చే విధానం లో అధికారుల ఆదేశాలు వస్తున్నాయి. బోధనకు సమయం ఇవ్వండి అని ఉపాధ్యాయులు అడగ వలసిన పరిస్థితి ఏర్పడింది. పెండింగ్ బకాయిలు పి ఆర్ సి కమిటీ మరియు ఐ ఆర్ ప్రకటన ఇవ్వాలి అని డిమాండ్ లు నెరవేరాలి అందరూ కదలి రావాలని పిలుపు ఇచ్చారు.
ఈ సమావేశం కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సేవా లాల్ నాయక్ (ఆప్టా)అధ్యక్షత వహించారు. సెక్రటరీ జనరల్



జి.భాస్కర్(బి టి ఎ)కార్యదర్శి నివేదిక ను సమర్పించారు. ఈ సమావేశం యందు యు టి ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ మరియు ప్రధాన కార్యదర్శి నవీన్ పాటిల్, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు గోకారి మరియు ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఎ పి టి ఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి మరియానందం, ఆప్టా జిల్లా అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి,
ప్రధానోపాధ్యాయుల సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ , డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, బి టి ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి నందీశ్వరుడు మరియు ఇతర నాయకులు పాల్గొనటం జరిగింది.

# అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తే ప్రధానం

## - రెవెన్యూ సేవల దరఖాస్తులపై సత్వరం స్పందించండి

## - ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించడం ప్రధానమని. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ స్పష్టం చేశారు.
బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ. ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వే, పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. భూ సేకరణ, రీ సర్వే, కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు, కొత్త రేషన్ కార్డులు, ఈ-కేవైసీ, ప్రజా పంపిణీ వ్యవస్థ సరుకుల పంపిణీ తదితర అంశాలతో పాటు పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కార నాణ్యత నిర్ధారణకు అర్జీదారుల సంతృప్తే గీటురాయని. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరిత గతిన పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సేవల దరఖాస్తులపై ప్రత్యేకంగా




దృష్టిసారించాలని. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నాణ్యతతో సేవలందించాలని సూచించారు. రీసర్వే కార్యకలా పాలను లక్ష్యాలకు అనుగుణం గా పూర్తిచేసేందుకు చొరవ చూపాలన్నారు. జాతీయ రహదారులతో పాటు వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ కార్యకలాపాల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) పటిష్ట అమలుకు చొరవ చూపాలని, క్షేత్రస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు చౌక ధరల దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, సర్వే-ల్యాండ్ రికార్డుల ఏడీ పి.త్రివిక్రమరావు, కేఆర్సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యార్థి బస్సు ఏర్పాటు చేయకపోతే

# ఆర్టీసీ డిపోలను ముట్టడిస్తాం: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**మంత్రాలయం జూలై31(రిపబ్లిక్ న్యూస్):-**
బుధవారం కోసిగి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బస్సులు ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున రాస్తారోక నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో దేశంలోనే వెనుకబడిన కోసిగి మండలం రోజురోజుకు మరింత అక్షరాస్యత తగ్గి పోతుందని అన్నారు ఎందుకంటే దాదాపు కోసిగి మండలంలో వేల సంఖ్యలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక 50 శాతం మంది విద్యార్థులు చదువును వదిలేసి వలస కూలీలుగా మారిపోతున్నారు అదేవిధంగా విద్యార్థులు ఎలాగైనా విద్యను అభ్యసించాలని రవాణా సౌకర్యం బస్సులు లేకపోయినా ఆటోలో ప్రమాదకరంగా ప్రయనిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు మరోపక్క విద్యార్థులకు ఆటో సౌకర్యం లేని గ్రామాల విద్యార్థులు కాలినడకన వెళు న్నారని వారన్నారు 20 శాతం మంది మహిళ విద్యార్థులు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు చూసి మాకు కూడా అలా జరగొచ్చు అని భయపడుతూ విద్యకు




దూరమవుతున్నారు అన్నారు చింతకుంట పల్లెపాడు కోసిగి మండలం ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలురు ఉన్నత పాఠశాల లకు వేల సంఖ్యలో విద్యను అభ్యసించడానికి వస్తున్నరు దాదాపు 70 శాతం మంది విద్యార్థులు బస్సులు లేకపోవడంతోనే విద్యకు దూరం అవుతున్నారని అన్నారు గత మూడు రోజుల క్రితం చింతకుంట పల్లెపాడు మీదుగా కోసిగికి బస్సు ఏర్పాటు చేయాలని ఎమ్మిగనూరు డిపో మేనేజర్ కి వినతి పత్రం రూపంలో సమస్యను వివరించిన కూడా డిపో మేనేజర్ పట్టించుకోవడంలేదని అన్నారు అదేవిధంగా ఆదోని డిపో



మేనేజర్ విద్యార్థులకు సమయానికి వచ్చే బస్సులను వేరే గ్రామాలకు మళ్లించి, కరిని తిప్పలదొడ్డి వివిధ గ్రామాల విద్యార్థులు రోజు నడుచుకుంటూ అర్ధరాత్రి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు, ఆదోని డిపో మేనేజర్ కు విద్యార్థులు అంటే అంత చులకన అన్నారు ఇలాంటి డిపో అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున డిపో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు వీరేంద్ర, దేవేంద్ర, మండల నాయకులు కృష్ణ మూర్తి, అశోక్, కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే ప్రధాన లక్ష్యం

## ఉల్లాస్ ఫేస్ -2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్







**అనంతపురం కార్పొరేషన్, జులై 30(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని వయోజనములందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ పిలుపు నిచ్చారు. బుధవారం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లోని నూతన సమావేశ భవనంలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 20 25 - 26 సంవత్సరంనకు సంబంధించి ఉల్లాస్ ఫేస్ - 2 అక్షర ఆంధ్ర జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో 1,25,578 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యసాధన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వయోజనులకు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు బోధన అభ్యాసన కార్యక్రమం చేపట్టడంజరుగుతుందన్నారు. అలాగే బోధన వాచకములతో పాటు దృశ్య శ్రావణ వీడియోలు మరియు అభ్యాసన పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికై సంబంధిత అధికారులు సమన్వయంతో పరస్పర సహకారాలు అందిపుచ్చుకొని జిల్లాలో ప్రథమస్థానంలోఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2023 సంవత్సరంలో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా జిల్లాలో 15 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 3,76, 734 మంది నిరక్షరాశులను గ్రామ వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో గుర్తించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 20 25- 26 సంవత్సరంలో ఆసక్తిగల 1,25,578 మంది వయోజనులను నిరక్షరాస్యులుగా ఎంపిక చేసి వారందరినీ అక్షరాస్యులుగా చేయడానికి అవసరమైన మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో విడతగా అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 20 నుండి మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి వారికి మ్యాచింగ్ బ్యాటింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ నుఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
అనంతరం వయోజన విద్య ఉపసంచాలకులు సంపంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26 నుండి ఆగస్టు 6వ తేదీ వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ కి మరియు రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణా కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శైలజ, విద్యాశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, ఎంపీడీఓలు తేజ్యోష్ణ, విజయలక్ష్మి, డిఆర్డిఏ ఏపీఎంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు మెప్మా , వయోజన విద్య సిబ్బంది శ్రీధర్ సూర్యనారాయణ ,రమణ పరమేశ్వరప్ప, రవి లక్ష్మీనారాయణ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 4న ఉచిత వినికిడి పరీక్షలు

## ఏకంబరి రామలింగేశ్వర దేవాలయం కమిటీ సమక్షంలో

**బషీరబాద్ జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**
బషీరాబాద్ ఏకంబరి ఆలయ కమిటీ సమక్షంలో ఆగష్టు 4వ తేదీన దేవాలయం సమీపంలో ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించడం జరిగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినికిడి పరీక్షలకు డాక్టర్ లు తలారి శ్రీశైలం (పూణే), జోగి ఆంజనేయులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశని పరిసర గ్రామ ప్రజలు తెలంగాణ - కర్ణాటక వారు వియోగించుకోగలనరని తెలిపారు. వినికిడి పరీక్షలు చేయించుకోవల్సిన వారు ముందు గా 8555804299,6302770944 కి కాల్ చేసి నమోదు చేసుకోగలరని తెలియజేశారు.



# దేవాదాయ శాఖ, రోడ్లు భవనాల శాఖ మంత్రుల వారికి ఆశీర్వచనములు నిర్వహించిన

## కొత్తూరు దేవస్థానము అర్చక అధికార సిబ్బంది

**పాణ్యం ప్రతినిధి.(ప్రజా రిపబ్లిక్ న్యూస్) జులై 30.**
స్థానిక మండలంలోని కొత్తూరు దేవస్థానం లోరాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇరువురిని ప్రముఖ క్షేత్రమైన కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానము అర్చక మరియు అధికార సిబ్బంది బుధవారం వేదమంత్రములతో ఆశీర్వచనము నిర్వహించారు. కొలిమిగుంట్ల



మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు ఏడు కోట్లతో నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయము కుంబాభిషేకమునకు హాజరైన వారికి మంత్రి బిసి.జనార్దన్ రెడ్డి స్వగృహం నందు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.మోహన్, అనంతపురం జిల్లా అధికారి సి.తిరుమలరెడ్డి, కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఈఓ. యంరామక్రిష్ణ, యాగంటి ఈఓ పాండురంగారెడ్డి, అర్చకులు సురేష్ శర్మ, కృష్ణయ్య స్వామి, అధికార సిబ్బంది నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, కంకణధారణ చేసి వేద మంత్రములతో ఆశీర్వచనములు చేశారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రోజు రోజుకు పడిపోతున్న బిఆర్ఎస్ పార్టీ గ్రాఫ్.

## నియోజకవర్గ ప్రజల మధ్యలో పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఆదరణ.

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఎల్లారెడ్డి జులై30రిపబ్లిక్ న్యూస్**
ఎల్లరెడ్డి నియోజకవర్గం లోని సదాశివనగర్ మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ %ఎణజ% చైర్మన్ ముదాం సత్యం, %డ% శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే మదన్ మోహన్ , మహేందర్ రెడ్డి, ముదాం సత్యం, %డ% శ్రీనివాస్ రెడ్డి గారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలకుల అసమర్ధ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు, ప్రజలకు న్యాయం జరగకపోవడం వల్ల విసుగొచ్చింది. కానీ గత 18 నెలల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో ఎల్లారెడ్డిలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుంది. అది చూసి ఆకర్షితులమయ్యాం అని చెప్పారు. ప్రాంతంలో సీసీ రోడ్లు నిర్మాణం, బోర్ల తవ్వకం, ఇందిరమ్మ ఇళ్ల మంజూర్లు, కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు, %జవీ=ఖీ% చెక్కులు ఇంటికే చేరవేసే సదుపాయం, %ూాజ% ద్వారా ఆర్థిక సాయం వంటి అనేక పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన వివరించారు.





# పూర్ణశ్రీ హెూటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ పట్టణంలో రథం సెంటర్ నందు పెరుమళ్ళ సునీల్ ఆహ్వానం మేరకు పూర్ణశ్రీ హెూటల్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ జనసేన నాయకులు కొమ్మవరపు స్వామి, కొమ్మినేడి సత్యనారాయణ, చందర్లపాడు మండల అధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, వీరులపాడు మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు, సూర సత్యనారాయణ, కొట్టె బద్రి, పురంశెట్టి నాగేంద్ర, పుప్పాల భరత్ సాయి, తోట మణికంఠ, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కేంద్రములో అధిక ధరలకు విక్రయిస్తున్న ఎరువుల దుకాణాన్ని సీజ్ చేసిన జిల్లా కలెక్టర్

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి డీసీఎంఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాన్ని సీజ్ చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఎరువుల ధరలను బోర్డుపై రాయాలని సూచించారు. వెంటనే ఫోన్లో ఓ రైతుతో కలెక్టర్ ఎరువుల ధరలపై మాట్లాడారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ తీసుకుంటున్నారని సంబంధిత రైతు చెప్పారు.




ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:2023/87888
గురువారం 31 జూలై 2025

## టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

### శ్రామిక మహిళ జిల్లా కో కన్వీనర్ ఎన్.సి.హెచ్. సుప్రజ, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి తీవ్రంగా ఖండించారు

**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



మైలవరం పంచాయతీలో పనిచేస్తున్న భవాని అనే కార్మికురాలుపై దాడికి తెగబడ్డ టిడిపి నేత కటారి ఉమామహే శ్వరరావు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని శ్రామిక మహిళ జిల్లా కో కన్వీనర్ ఎన్.సి. హెచ్. సుప్రజ, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్ తీవ్రంగా ఖండించారు. రోజువారి దినచర్యగా తన విధులలో హాజరైన పంచాయతీ కార్మికురాలు భవాని (40) చెత్తను వీధి వీధినా సేకరించే సమయంలో జరిగిన ఘటనకారులో నుంచి దిగి వచ్చి రాగానే చంపలపై కొడుతూ కడుపులో తన్ని వీరంగం సృష్టించిన టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు. అణగారిన బడుగు బలహీన వర్గాలపై అధికార పార్టీ నేత చేసిన దాష్టికానికి శ్రామిక మహిళ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. టిడిపి నేత కటారి ఉమామహేశ్వరరావు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన చేస్తున్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, ఎన్,సి హెచ్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం మహేష్, ఇస్సాకు తదితర, నాయకులును అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నాయకు లును వెంటనే విడుదల చేయాలి.

## బారసాల వేడుకలకు కుటుంబ సమేతంగా హాజరైన సమినేని కుటుంబం



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ అమరావతి కన్వెన్షన్ నందు సామినేని ఉదయభాను సోదరుడు ప్రముఖ పారిశ్రామికవేత్త సామినేని రవిచంద్ మనవడి బారసాల వేడుకలకు కుటుంబ సమేతంగా హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమల భాను, సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు.

## కాలువ పూడికతీత పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో కాలువ (షిల్ట్) పూడికతీత పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్‌తో పాటు కూటమి నేతలు కలిసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.నందిగామ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ కాలువ పూడికతీత పనులు కీలకమైన వని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. "పట్టణంలో శుభ్రత, పరిశుభ్రతను మెరుగుపరచడం తోపాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను తగ్గించేందు కు ఈ పనులు దోహదపడతా యి. ప్రజల సౌకర్యం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది," అని ఆమె అన్నారు. ఈ పనులకు రూ.15 లక్షల నిధులను ఆర్థిక శాఖ (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) ద్వారామంజూరు చేయడం జరిగిందని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోవ రాజ్, స్థానిక కూటమి నేతలు, అధికారులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పనులు పూర్తయితే, నందిగామ లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడ డంతోపాటు, పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార నుంది. ఈ కార్యక్రమం స్థానికుల నుండి సానుకూల స్పందనను రాబట్టింది.

## జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవికి సమస్యలు తెలిపిన పరిటాల రైతులు

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



కంచికచర్ల మండలం పరిటాల గ్రామ రైతులు గత కొన్ని సంవత్సరాలుగా క్రషర్లు, క్వారీల వలన పడుతున్న ఇబ్బందులు వారి సమస్యలను తెలుసుకున్న నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి క్రషర్లు, క్వారీల వల్ల 1400 ఎకరాల సాగు చేసే రైతులు తీవ్రఇబ్బం దులకు గురవుతున్నారని పంట కూడా పండించుకొలేని స్థితిలో మా పొలాలు అలాగే అమ్ముకో లేని స్థితిలో ఉన్నామని ముందు చూస్తే నుయ్యి వెనక చూస్తే గొయ్యి అనే సామెతల రైతుల యొక్క బాధలు ఉన్నాయని నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్ళపల్లి రమాదేవి తెలిపారు. ఈ క్రషర్స్ లలో వైసీపీకి చెందిన బినామీలే ఉన్నారని వెల్లడించారు. త్వరలో పూర్తి ఆధారాలతో సమాచారంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని రైతులతో సహా కలుస్తామని రైతుల బాధను ఆయనకి వివరిస్తామని జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి పేర్కొన్నారు. అనంతరం వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో రావుల వెంకటేశ్వరావు కుటుంబాన్ని, కంచికచర్ల పట్టణంలో దేవిరెడ్డి నాగరాజు కుటుంబాన్ని, తాటి ఠాగూర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## ఈ నెల 31న మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశం

### - ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజనిది, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ, పున్నమ్మతోట లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఈ నెల 31వ తేదీ గురువారంతో ముగియనున్నా యని ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 5,000 మందికి అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ముగియనున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి అష్ట బంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహొత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని. బుధవారం సాయంత్రం విశేష మహాశాంతి తిరుమంజనం, ధాన్యాధివాసం సర్వదైవత్య హొమాలు జరిగినట్లు తెలిపారు. 31వ తేదీన మహాపూర్ణాహుతి, ఆలయ ప్రవేశం, కుంభాత్ బింబ సమారోహణం, కళావాహనం, ప్రథమ కళార్చనము, మహా సంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు జరుగుతాయని. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు. కావున భక్తులందరూ ఈ విశేష హొమాలు, స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం వితరణను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తిరుమల తిరుపతి దేవస్థానం తరపున కోరుతున్నట్లు మల్లికార్జున తెలిపారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ లో నూతనంగా ఏర్పడిన సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగతం తెలిపిన అనంతరం వారిని శాలువాతో సన్మానించిన జిఎంఆర్ టీం సభ్యులు ర్యాలమడుగు మాజీ ఎంపీటీసీ అమ్రే నాయక్,తాజా మాజీ సర్పంచ్ పుండ్లిక్, 4వ వార్డ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, 8వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారం, నారాయణఖేడ్ బీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ సాగర్,అభి పవర్, నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు

## నందిగామలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాల వివరణ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం నాడు ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ కూటమి నేతలు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమం ప్రారంభంలో తంగిరాల సౌమ్య తెలుగుదేశం పార్టీ జండా దిమ్మెను ఆవిష్కరించి, కూటమి ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రజా సౌకర్య కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యతను స్వీకరించారు. ఆమె ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి సవివరంగా తెలియజేస్తూ, ప్రజలకు కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోంది. ప్రతి గ్రామంలోనూ, ప్రతి ఇంటిలోనూ సుపరిపాలన యొక్క ప్రయోజనాలు చేరవేయడమే మా లక్ష్యం. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు. తక్కెళ్ళపాడు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల మధ్య సమన్వయం మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు స్థానిక నేతలు తంగిరాల సౌమ్య నాయకత్వాన్ని ప్రశంసించారు.

# ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లోనూ క్రెడిట్ డే నిర్వహించాలి

### - కౌలు రైతులకు రుణాల మంజూరును వేగవంతం చేయండి

### - బ్యాంకులు, బ్రాంచ్‌ల వారీగా సీసీఆర్‌సీ పంట రుణాల లక్ష్యాలు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



సీసీఆర్‌సీ కార్డులున్న ప్రతి అన్నదాతకూ సత్వరం పంట రుణాలు మంజూరు చేయాలని. ఇందుకు ప్రతి బ్యాంకు బ్రాంచ్‌లో క్రెడిట్ డే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ బ్యాంకర్లకు సూచించారు. సీసీఆర్‌సీ కార్డు లున్న కౌలు రైతులకు సాగు రుణాల మంజూరుపై కలెక్టర్ లక్ష్మీశ. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియతో కలిసి బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌలు రైతులకు 56 వేల సీసీఆర్‌సీ కార్డుల జారీ లక్ష్యం కాగా ఇప్పటికే 42,415 కార్డులు అందించడం జరిగిందని, ఈ నేపథ్యంలో వారికి సత్వరం బ్యాంకులు రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. రుణాలు పొందడం వారి హక్కు అని దీన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు. బ్రాంచుల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను చేరు కునేందుకు కృషిచేయాలన్నారు. సీసీఆర్‌సీ రుణాల మంజూరు అనేది బ్యాంకుల పనితీరుకు కీలక ప్రగతి సూచిక అని. ఇందులో మెరుగైన పనితీరు కనబరిచిన బ్యాంకులు, బ్రాంచులకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగ వృద్ధికి, రైతులు, కౌలు రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నా రు. చాలా అంశాల్లో ఎన్టీఆర్ జిల్లా ముందంజలో ఉంటోందని, సీసీఆర్‌సీ కార్డులపై రుణాల మంజూరులోనూ జిల్లాను ముందు వరుసలో నిలపడంలో బ్యాంకులు భాగస్వాములు కావాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు కూడా కౌలు రైతులు పంట రుణాలు పొందడంలో సహాయసహకా రాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. తుపాన్లు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు వివిధ పంటలకు బీమా పరిహారం పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునర్నిర్మించిన వాతావరణ ఆధారిత పంట బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) ను రైతులు స్వచ్ఛందంగా సద్విని యోగం చేసుకునేలా ప్రోత్సహిం చాలన్నారు. వ్యవసాయ భూమి కలిగిన యజమానులు, సీసీఆర్‌సీ కార్డులు పొందిన సాగుదారులు పథకాల్లో చేరేందుకు అర్హులని వివరించారు. బ్యాంకుల నుంచి పంట రుణం పొందిన రైతులకు రుణంతో పాటు విజ్ఞప్తి మేరకు బీమా ప్రీమియం కూడా మంజూరు చేయడం జరుగు తుందని. అదేవిధంగా పంట రుణం తీసుకోని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ), బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించి, జాతీయ పంట బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ)లో నమోదు చేసుకొని పథకంలో చేరవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.
సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### - కొత్త ఆవిష్కరణలు దిశగా ముందడుగు వేయాలి

### - జీవనోపాది రుణాలను సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా చేస్తున్న ప్రయాణంలో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన అవసరముందని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. డీఆర్‌డీఏ ద్వారా అమలవు తున్న పథకాల వివరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆలోచనలతో వచ్చిన వారిని ప్రోత్సహించి ఆ ఆలోచనలకు ప్రాజెక్టులుగా రూపమిచ్చేందుకు, పారిశ్రామిక యూనిట్లు స్థాపిం చేందుకు బ్యాంకింగ్ లింకేజీ, శిక్షణ తదితరాల ద్వారా చేయిపట్టి నడిపించేందుకు వీలుగా రోజుకో శాఖ కలెక్టరేట్ లో ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఔత్సాహికులకు ఆయా శాఖల ద్వారా అమల వుతున్న పథకాలు, కార్యక్రమా ల వివరాలను కూడా తెలియ జేయడం జరుగుతోందన్నారు. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావా లనేది లక్ష్యమని, ఇందుకోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దార్శనిక ప్రణాళికల లక్ష్యాల్లో భాగంగా 2026-27 నాటికి రూ. 4.15 లక్షల తలసరి ఆదాయం సాధించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో 2025-26లో స్వయం సహాయక సంఘాలకు దాదాపు రూ. 675 కోట్లు మేర బ్యాంక్ లింకేజీని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని. అదేవిధంగా స్త్రీనిధి కింద రూ. 133 కోట్లు, ఉన్నతి కింద రూ. 9.70 కోట్లు లక్ష్యంగా ఉందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాదు ల రుణాలను సద్వినియోగం చేసుకొని తమను తమ కుటుం బాలను ఆర్థిక సాధికారత దిశగా నడిపించుకోవాలని. రుణాల సద్వినియోగంతో స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు ద్వారా తమ కాళ్లపై తాము నిలబడటమే కాకుండా మరో పది మందికి ఉపాధి కూడా కల్పించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఆర్‌డీఏ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ షేక్ రియాజ్ పాల్గొని మాట్లాడు తూ, మానవ అక్రమ రవాణా కార్యకలాపాలు ప్రపంచానికి పెను సవాలుగా మారాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కఠినమైన చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ప్రపంచ మాఫియా, డ్రగ్స్ మాఫియా మాత్రం ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆశ చూపించి వారిని ఇటువంటి భయంకర మైన పనులు చేయిస్తూ, బలవంతంగా ఒకరి హక్కులను స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ ఉండదని మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించేటందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రజల యొక్క హక్కులను పరిరక్షించటం, శ్రమ, లైకిక, దోపిడీకి గురవుతున్న వారిని గుర్తించి రక్షించడమే ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవిఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి రాయప్ప మాట్లాడుతూ ఇప్పుడున్న కంప్యూటర్ యుగములో యువత కృషి, సంకల్పం, పట్టుదలతో బాగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, యువత సమాజంలో అనేక మైనటువంటి సవాళ్లను ఎదుర్కొని ఒక సింహం వలె తన లక్ష్యాన్ని సాధించాలని ఆ లక్ష్యాన్ని సాధించినప్పుడే యువతకు గుర్తింపు వస్తుందని ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా ఉండి, మీకు అక్రమ గంజాయి, డ్రగ్స్, మానవ సమాజ వ్యతిరేక కార్యకలాపాల పై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారి కాలనీ అధికారులు కానీ తెలియపరచి నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు. మాజీ ఏజీపీలు, మట్ట ప్రసాద్, బొ%శీ%దలపాటి రామకృష్ణ, గుర్రాల వెంకటరత్నం, వేల్పుల స్వామి, యరగొర్ల రామారావు, కొమ్మినేని మౌలేశ్వరరావు, కంతేటి శ్రీనివాసరావు, ఆతుకూరు బాలాజీ, వేల్పుల ప్రభాకర్ రావు, మన్నెం దాస్, ఎం. ఎల్. యస్. సి స్టాఫ్, గంగా జ్యోతి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఐటీ సెజ్ లలో ఉద్యోగుల నివాస గృహాలకు స్థలాలు కేటాయించాలి

## లోక్ సభ జీరో అవర్ లో కేంద్రానికి విజ్ఞప్తి చేసిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, 30 జూలై ( రిపబ్లిక్ న్యూస్ ) :** పార్లమెంట్ సమావేశాలు వేదికగా దేశవ్యాప్తంగా ఐటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తనదైన శైలి లో గళమెత్తారు.
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ( ఐ.టి) ని అభివృద్ధి చేసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆర్థిక మండళ్లు ( సెజ్ ) లలో ఐ.టి ఉద్యోగులకు ప్రత్యేకంగా నివాస గృహాల కోసం స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తారు. భారత్ ఐటీ సేవల ఎగుమతుల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని,2005లో %వి%23 బిలియన్ నుండి 2025 నాటికి %వి%200 బిలియన్‌కి పెరిగి, 50 లక్షల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. దేశ వ్యాప్తంగా 351 ప్రత్యేక ఆర్థిక మండళ్ళలో 226 ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలకు కేటాయించగా,బెంగళూరు, హైదరాబాద్, గురుగ్రామ్, పుణే, చెన్నై వంటి నగరాల్లో ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే, ఈ క్లస్టర్లలో పనిచేసే లక్షలాది యువతీ, యువకులకు ప్రధానంగా నివాస సమస్య ఎదురవుతుందన్నారు. సెజ్ లు పట్టణాలకు దూరంగా ఉండడంతో గంటల తరబడి ప్రయాణ భారంతో పాటు అధిక అద్దెలు ఐటి ఉద్యోగులకు భారంగా మారుతున్నాయని, తద్వారా ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవ్వడంతో పాటు ఆర్థికంగా నష్ట పోతున్నారన్నారు. సెజ్ చట్టం ప్రకారం నివాస నిర్మాణాలకు అనుమతి ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో స్పష్టమైన విధానాలు, లేకపోవడం వల్ల అభివృద్ధి మందగిస్తోందని తెలిపారు. కేంద్రం దీనిపై దృష్టి సారించి ఐటీ/ఐటీఈఎస్ సెజ్ లలో లేదా సమీపంలో నివాస గృహాల నిర్మాణానికి స్పష్టమైన జాతీయ మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. దీనివల్ల పట్టణాల్లో రద్దీ తగ్గడంతో పాటు మహిళా ఉద్యోగుల భద్రతకు ఆస్కారం కలుగుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**ప్రతి ఒక్కరికి తప్పకుండా రేషన్ కార్డు వస్తుంది - కలెక్టర్ రాజశ్రీ షా .**
**ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురండి .**



**ఇచ్చోడ 30 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** ఇచ్చోడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డు వస్తుందని, ఆహార భద్రత కార్డులో ఏవైనా తప్పులు ఉన్నా ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను కూడా త్వరితగతముగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతాయని, ఎవ్వరు కూడా అధర్య పడద్దని, ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా గారు,జేసీ శ్యామలాదేవి,%=ణూ% స్రవంతి,%ణూూ% వాజిత్ ఆలీ , సిరికొండ తహసిల్దార్ తుకారం, ఇచ్చోడ తహసిల్దార్ సత్యనారాయణ, సిరికొండ డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్,అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల. నరసయ్య , ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్, సిరికొండ మరియు ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్


# మల్లెపూల.నరసయ్య కి ఘన సన్మానం



**ఇచ్చోడ 30 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** ఇచ్చోడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల.నరసయ్య గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు, ఒక విద్యావంతుడికి ఇలాంటి పదవి రావడం చాలా గర్వకారనంగా ఉందని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులో నింపే ఈ పదవి చాలా గొప్పదని ఇచ్చోడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం. నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఏఎంసీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చవాన్ శేషారావు, సిరికొండ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు పాండురంగ్, బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ముస్తఫా,బోథ్ నియోజవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు. లక్ష్మణ్,ఇచ్చోడ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ జాయిద్, కంచం. లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ షేక్.మహబూబ్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ గోవర్ధన్,సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపిటిసి బగునూరే.మాధవ్ పటేల్, బజార్హత్నూర్ మండల్ సీనియర్ నాయకులు శివుడు,షఫీ అహ్మద్, ప్రవీణ్, హరీష్ ఈశ్వర్,షేక్. జహీర్, సదానందం, ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ఏర్పాటు చేయాలి

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ, 30 జూలై ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ఏర్పాటు చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి కేంద్ర విద్యా శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో చర్చించారు, అలాగే కాకినాడ జిల్లాలో కేంద్ర విద్యాసంస్థలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంమానూర్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామ నివాసి శ్రీమతి నౌసిన్ బేగం గారిసీఎంఆర్ఎఫ్ చెక్కు 18500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వారితో పాటు దిగంబర్ రెడ్డి,రాజు మాజీ సర్పంచ్లు,సిద్ధారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,వెంకట్ రెడ్డి పి ఏ సి ఎస్ వైమాజీ డైరెక్టర్, అశోక్ రావు పాటిల్,నారాయణ మాజీ ఎంపీటీసీ, నవాజ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం చల్లగిద్ద తాండకు చెందిన నాగ్ నాథ్ తండ్రి కేశ నాయక్ గారికి ఇటీవల పాము కాటు వేసిన అందున నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, మాజీ ఎంపిటిసి రాజు,నాయకులు సర్దార్ నాయక్, తదితరులు ఉన్నారు.ధ

## సంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిని కలిసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
జహీరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు మాణిక్ రావు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా బుధవారం కలిసారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు మంత్రి వివేక్ వెంకట స్వామిని అభ్యర్థించారు.

# పక్కా సమాచారంతో గోవా మద్యం పట్టివేత

## జహీరాబాద్ పోలీసులు



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
గోవా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని జహీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో %గ్ఎదీ% డీటీఎఫ్ ఎస్ఐ హనుమంత్ తన సిబ్బందితో కలిసి చిరాగ్ పల్లి దగ్గర వాహనాల్ని తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఓ కారులో గుర్తించిన పోలీసులు 162 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కారును సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జగిత్యాలలో విచిత్ర ఘటన

## మంచి భార్యా పిల్లలను వదిలేసి ఓ ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేస్తున్న యువకుడు



**రాయికల్. జూలై 30.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలో ఒక అశ్చర్యకర ఘటన వెలుగుచూసింది. ఇద్దరు పిల్లల తండ్రి అయిన వ్యక్తి, తన భార్యను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం చేసస్తున్నాడు. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్‌కు సారంగాపూర్ మం. పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్, హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపు తో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్య లాస్యను వదిలి, దీపుతో సహజీవనం ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య, మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్ కు రాకపోవడంతో ఆందోళన కు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో తన ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూమ్ కు తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు రాజశేఖర్, దీపు లను స్టేషన్‌కు తరలించి విచారణ ప్రారంభించారు. కాగా స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది.

## బీసీ రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అల్లె వెంకటేష్ యాదవ్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జులై 30( రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ మాట ప్రకారంగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ యువజన విభాగం ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీలను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తూ, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించే కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. పారదర్శకత లేకుండా లోప భూయిష్టంగా కులగణన చేయించి, హడావుడిగా అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా ఆర్డినెన్స్ తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని తెలిసి కూడా ఆర్డినెన్స్ తీసుకొచ్చి మరోసారి బీసీలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఇతర రాజకీయ పార్టీలపై నెపం నెట్టకుండా, బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి, స్పష్టత నిచ్చినాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.

# నిరుపేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు




**రాయికల్. జూలై 30.( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామం లో ఒక్క నిరుపేద మహిళా రసమళ్ళ ధర్మమ్మ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఈరోజు వారు ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసుకోవడం జరిగింది.... ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు నాకు ఇల్లు వచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు జీవన్ రెడ్డి సార్ కి చాలా రుణపడి ఉంటాను.....ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ గుర్రం మహేందర్ రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల సాగర్ గారు పాల్గొనడం జరిగింది.


# పచ్చని మొక్కలు పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి

## 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ జూలై 30**
కుప్పం పురపాలక సంఘం పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించడానికి కమిషనర్ శ్రీనివాసరావు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని 9వ వార్డు మోడ్రన్ కాలనీ ప్రాంతంలో జాతీయ రహదారికి ప్రక్కన చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్లు ఎంతగానో సహకరిస్తోందన్నారు. అంతేకాక పచ్చని చెట్ల వల్ల గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి మానవ జీవన విధానానికి సహకరిస్తుందన్నారు. గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పురపాలక సంఘం కమిషనర్ సహకారంతో తమ చేతుల మీదుగా మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ కో ఇంచార్జి తిరుమగళ్, యూనిట్ ఇంచార్జి నబీవుల్లా, స్థానిక పార్టీ అధ్యక్షులు అల్లా బకాష్, బూత్ ఇంచార్జి గనివుల్లా, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగభూషణం, మహిళా అధ్యక్షురాలు షానజ్ బేగం, వార్డ్ ప్రధాన కార్యదర్శి ఫరూక్, నాయకులు అస్లాం, సమీర్ తదితరులతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ లో సహాయ కార్మిక శాఖ అధికారి అవినీతి పై విచారణ



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై సిద్దిపేట కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు బుధవారం విచారణ ప్రారంభించారు. ఇటీవల సహాయ కార్మిక అధికారి గిరిరాజుపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో గిరిరాజుపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన అధికారులు విచారణ చేపట్టారు.

# ధన్నారం లో మంచి నీళ్లు కోసం బిందెలతో రోడ్డెక్కిన మహిళలు..!

**వికారాబాద్ జులై 30 (రిపబ్లిక్ న్యూస్)**



వికారాబాద్ మున్సిపల్ పరిధిలో ని 2వ వార్డు ధన్నారం లో మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాక నా నా ఇబంధులు పడ్డా పట్టించుకునే నాడుడే లేదు..ధన్నారం లో నీటి కష్టాలు వున్నాయి అని ఎన్ని సార్లు చెప్పినా పెడ చేవిన పేడుతున్నారు ఇంకా ఎన్ని రోజులు ఈ కష్టాలు గత ప్రభుత్వం లో ఎనాడు ఇన్ని కష్టాలు చూడలేదు ఇప్పుడు ఎందుకు ఈ విధంగా నీటి కష్టాలు....!ధన్నారం కాముని కంత లో నీటి కష్టాలు ఎంత గా అంటే మహిళలు బింద్యల తో కొట్టుకునే పరిస్థితి వస్తుంది...ప్రతీ గ్రామానికి వైన్ షాపులు ఏర్పాటు చేస్తాం అంటున్న ప్రభుత్వం... ముందు త్రాగటానికి మంచి నీళ్లు ఇవ్వండి అని ధన్నారం గ్రామస్తులు.. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....దయచేసి సంబంధిత అధికారులు ధన్నారం లో నీటి సమస్య లేకుండా వెంటనే పరిష్కారం చేయాలి అని గ్రామస్తులు కోరుకుంటున్నాను...

# రాయికల్ పట్టణంలో కోతులను పట్టిస్తాం

## మునిసిపల్ కమిషనర్. మనోహర్ గౌడ్

**రాయికల్. జూలై 30.( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో కోతులను పట్టిస్తాం మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ రాయికల్ పట్టణంలో కోతులు అధికంగా ఉన్నాయని పట్టణ ప్రజలు విన్నతులను స్వీకరిస్తూ వాటి కొరకై జాలీలు తెప్పించి పట్టించే ప్రయత్నం చేస్తున్నామని కమిషనర్ మనోహర్ గౌడ్ అన్నారు. వీధిలో వచ్చే కోతులకు మీరు వ్యర్థ పదార్థాలను కోతులకు ఇవ్వకుండా నేరుగా మున్సిపాలిటీ బండ్లకు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే సిమెంటు రోడ్డు కానీ డ్రైనేజీ కానీ కట్టేటప్పుడు మాకు తెలియపరచాలని సూచించారు. కట్టిన తర్వాత దానిని కూల్చలేము అని ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే కట్టే ముందు చెప్పాలని మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా అన్నారు.

# శాంతిపురం మండలం దండి కుప్పం గ్రామం ఎస్సీ బాలుర హాస్టల్ వైసిపి,విద్యార్థి విభాగం అధ్యక్షులు సురేష్ మరియు వైసీపీ నాయకులు సందర్శించడం జరిగినది


**శాంతిపురం రిపబ్లిక్ న్యూస్ జూలై 30**



కుప్పం నియోజకవర్గ శాంతిపురం మండలంలో దండికుప్పం %SC% బాలుర హాస్టల్ ను ఈరోజు వైఎస్సార్ సీపీ కుప్పం నియోజక వర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు సురేష్,స్థానిక సర్పంచ్ మరియు %EX% రెస్కో చేర్మెన్ చక్రపాణిరెడ్డి గారు, జిల్లా క్రియాశీలక అధ్యక్షుడు మురుగేష్,కుప్పం నియోజక వర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నగేష్ గారు ప్రసన్న కుమార్ కలసి సందర్శించడం జరిగింది.పిల్లలతో మాటలాడరూ పిల్లలు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదని ,నీటి కొరత ఉందని తెలిపారు. పేద పిల్లలు చదివే హాస్టళ్లు,పాఠశాలలపై ప్రభుత్వానికి చిన్న చూపు ఉండరాదని తక్షనమే అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం ఉంటుంది

## - సిరికొండ తహసిల్దార్ తుకారం.




**ఇచ్చోడ 30 జులై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** ఇచ్చోడ మండల కేంద్రం రైతు వేదికలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమంలో సిరికొండ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డుల పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ తహసిల్దార్ తుకారం మాట్లాడుతూ సిరికొండ మండలంలోని అన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి ఆహార భద్రత కార్డులు అందుతాయని, లిస్టులో పేరు రాని వాళ్ళు ఏవైనా తప్పులు ఉన్నచో మమ్మల్ని సంప్రదించాలని కోరారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని కార్డుల పేరు లేని వారు కార్డు రాని వాళ్ళు అధర్య పడద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్క. జంగు , సీనియర్ నాయకులు బగునురే. మాధవ్ పటేల్ , కుర్మ. సదానందం , కంచం.లక్ష్మణ్,ఈశ్వర్, చౌహన్. కిషన్ పటేల్, జింక.మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈ ఈ

**రాయికల్. జూలై 30.( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల జిల్లాలో మరో అవినీతి అధికారి ఏసీబీ ట్రాప్ కు గురయ్యారు. పంచాయతీరాజ్ శాఖలోని విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ వింగ్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పని చేస్తున్న అనిల్ కుమార్ ను లంచం తీసుకుంటుండగా ఏసీబీ ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్లకు చెందిన వెంకటేశం అనే కాంట్రాక్టరు గతంలో చేసిన పలు పనులకు సంబంధించి క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ ఇచ్చేందుకు అనిల్ కుమార్ లంచం డిమాండ్ చేశాడు. 23 లక్షల పైసలకు బిల్లుకు గాను రూ. 18.000 డిమాండ్ చేయగా చివరకు పదివేలకు బేరం కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం 3.000 రూపాయలు ఇచ్చిన బాధితుడు ఆ తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో బుధవారం మరో 7000 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపని పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని డిఎస్పి తెలిపారు

# ప్రజా పాలనలోప్రతి ఇంటికి సంక్షేమ పథకం

## ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకలు చేవాకులు మానుకోవాలి -నిధులు తెచ్చేది మేమే పథకాలు ఇచ్చేది మేమే

## మా కృషివల్లే నియోజకవర్గానికి నిధులు -అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల.నర్సయ్య



**బోథ్ 30 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల.నరసయ్య అన్నారుపది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని, ఎన్నడు లేని విధంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, పోడు భూముల,ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభవనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని దేనని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని దంబికాలు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానంగా చూడటం లేదని కొన్ని మండలాలపై వివక్ష చూపెడుతున్నారని ఇకపై అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాలను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, బోత్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేడుగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర సింగ్,షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్య కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్తు -జిల్లా ఆస్పత్రి, ఎంసీఎచ్ ఆసుపత్రులను తనిఖీ








**తాండూరు జూలై 30 (రిపబ్లిక్ న్యూస్)** తాండూర్ నియోజకవర్గం లో కొడంగల్ కు సంబంధించి కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్థు అన్నారు. బుధవారం తాండూర్ లో కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ల తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల కు సంబంధించిన మ్యాపు ను పరిశీలించి, అన్ని రూము లకు సీరియల్ నెంబర్లు వేయాలని, సిసి రోడ్డు, క్యాంపౌండ్ వాల్, సి సి టి వి లు ఏర్పాటు, సెక్యూరిటీ రూమ్ ఏర్పాటు, వాటర్, లైట్స్, అన్ని మౌలిక సౌకర్యాలతో ఒక వారము వరకు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రతి రూమును, ప్రతి వార్డు ను తిరిగి అక్కడి సిబ్బంది తో మాట్లాడారు. రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్నారు. ఆసుపత్రి లో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది తో ఎంత కాలం నుండి పని చేస్తున్నారు, మీకు ఇంకా ఏవైనా పరికరాలు అవసరమున్నాయా అని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ .. త్వరలోనే మెడికల్ కాలేజీకి సంబంధించిన పనులను వేగవంతం చేసి పూర్తి చేస్తామని అన్నారు. టెంపర్ వారిగా తాండూర్లో మెడికల్ కళాశాల కొనసాగుతుందని కౌన్సెలింగ్ వరకు అన్ని వసతులను సమకూరుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత తహసీల్దార్ తార సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ ఇ ఇ ఉమేష్,సంబంధిత అధికారులు, డాక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహ రెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**





నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్ మండలం రాంచందర్ తాండకు చెందిన కోపరేట్ సొసైటీ డైరెక్టర్ రాథోడ్ జయరాం నాయక్ సోదరుని కుమార్తె నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే
రేగోడ్ మండలం మర్పల్లి గ్రామానికి చెందిన సాయి రెడ్డి గారి కుమారుడు మానూర్ మండల %=×% శంకర్ రెడ్డి గారి వివాహం పట్టణంలోని %౧=% ఫంక్షన్ హాల్లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు వివాహానికి హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విట్టల్ రావు పటేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విట్టల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు అంజి రెడ్డి,భీమన్న, దిగంబర్,రాంచందర్ తాండ సర్పంచ్ మున్య నాయక్, మాజీ ఎంపిటిసి శంకర్, ఎంపిటిసి గోపి నాయక్, ఉప సర్పంచ్ చాకలి అడివప్ప, మొదల కుంట తాండ సర్పంచ్ గోవింద్ నాయక్, పుట్టి అంజయ్య, వార్డు సభ్యుడు చందర్ నాయక్ ,తదితరులు ఉన్నారు.

# మా వారసత్వ భూమి కాపాడండి

# మా చిన్నాన్న వాళ్ళ నుండి మా ప్రాణాలు కాపాడండి


## ముఖ్యమంత్రి,చంద్రబాబు నాయుడుని ఆశ్రయిస్తాం బాధితుడు వెంకటేష్ నాయుడు

**రిపబ్లిక్ న్యూస్ శాంతిపురం జూలై 30**





మహారాజ రాజశ్రీ గౌరవనీయులైన కుప్పం ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నమస్కరించి రాయు విన్నపం.
విషయం: మా నాన్నగారి వారసత్వ భూమిని మా చిన్నాన్న వాళ్ళ నుండి కాపాడి, మా ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా వినతిపత్రం.
నేను %ళి% వెంకటేష్ నాయుడు- 65%రి, నా/శీ ళి%మీ తండ్రి పేరు%రి%,దండి కుప్పం గ్రామం, శాంతిపురం మండలం, చిత్తూరు జిల్లా కు చెందినవాడను. మా నాన్నగారి వారసత్వంగా వచ్చిన 7.65 సెంట్లు సర్వే నంబర్/చిరునామా వివరాలు%రి% భూమిని మా చిన్నాన్న బిడ్డలు సురేష్,, చిన్నక్క, మంజునాథ్, చంద్రమ్మ, అంబిక, ప్రమీల, కార్తీక్, నరసింహ,మరియు, శేషప్ప గారి కుటుంబ సభ్యులు, వెంకటరమప్ప,కృష్ణప్ప, సుబ్బప్ప, శ్రీనివాసులు, చిన్నక్క వారి కుటుంబ సభ్యులు బలవంతంగా ఆక్రమించడంతోపాటు, మాకు తూతూ మంత్రంగా ఒక ఎకరా భూమి ఇచ్చి, మోసం చేసి ఒరిజినల్ డాక్యుమెంట్స్ వారి పేరు మీదే చేయించుకున్నారు, ఇదేంటని ప్రశ్నిస్తే వారందరూ చేరుకొని మా పైన ముక్కుముడిగా దాడి చేసి మా కూతురుని బలవంతంగా ఉరి వేసే ప్రయత్నం చేశారు. ఈ జరిగిన సంఘటనలు పైన సుమారు 5 రాళు బూదుగురు పోలీస్ స్టేషన్ చుట్టూ, మహిళా సంఘాలకు, ఊరిలో ఉన్న పెద్ద మనుషులకు పలుమార్లు విన్నవించిన వీరు నుండి మాకు ఎటువంటి న్యాయం జరగట్లేదు. మా పైన ఏ క్షణమైన దాడి చేయొచ్చు, బహిరంగంగా చంపేస్తామని బెదిరిస్తున్నారు, దయచేసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు అధికారులు స్పందించి మా భూమిని కాపాడి, పిల్లల ప్రాణాలను రక్షించాలని కోరుతున్నాను.ఈ అంశంపై మా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ, అనుకున్నదానిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. మా చిన్నాన్న వాళ్ళ నుంచి మాకు తీవ్ర భయాందోళన కలిగింది. మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని చేయవచ్చునని అనుమానం ఉంది.
కాబట్టి, మా వారసత్వ హక్కును రక్షించడానికి, మా భూమిని మా తరపు తర్వాత కాపాడి, మా ప్రాణాలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించవలసిందిగా తలంపించుకుంటూ, గౌరవ ముఖ్యమంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



# రాజకీయాలకు అతీతంగా సేవలు..

## మంచిని ప్రోత్సహించాలేకాని అడ్డుకోవడం సరికాదు

### మాజీ ఎమ్మెల్యే శిల్పారవి



**నంద్యాల జూలై 30( రిపబ్లిక్ న్యూస్) :**
శిల్పా సేవాసమితి ద్వార దశాబ్దానికి పైగా రాజకీయాలకు అతీతంగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మంచిని ప్రోత్సహించాల్సిందిపోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని, దీనివల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆద్వర్యంలో 133 ముంది మహిళలకు 21 లక్ష6వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా, బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు పి పి మధుసూదన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దకాలంపైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభాపేక్షలేకుండా శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో శిల్పాసహకార్, రైతుసహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైఎస్సార్ కళ్యాణముండవం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవాకార్యక్రమాలను కొందరు పనిగట్టుకొని అడ్డుకుంటున్నారని అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. తాము చేస్తున్న సేవాకార్యక్రమాలకు అడ్డుకునేవారు అంతకంటే ధీటుగా పోటీపడి ప్రజలకు వారు సేవలను అందించాలని హితవుపలికారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా నంద్యాల ప్రజలను శిల్పాకుటుంబంగా భావిస్తూ సేవాకార్యక్రమాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రజల మంచిని కోరేవారు ఎవరైనా శిల్పా సేవాకార్యక్రమాలను ఆడ్డుకోరన్నారు. శిల్పా సేవాసమితి ఒక వ్యాపార సంస్థకాదని రాజకీయాలకు తావులేకుండా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శిల్పా మహిళా సహకార్ ద్వార రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ది సాధించాలని కోరారు.

# లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా నిజాముద్దీన్

- నంద్యాల, సేవా ప్రగతి, బేతంచెర్ల, ఆదోని క్లబ్బులతో కూడిన జోన్ కు చైర్మన్ గా నిజాముద్దీన్.
- గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చేసిన విశిష్ట సేవలను గుర్తించి జోనల్ చైర్మన్ గా నియమించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ
- . అభినందించిన ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్. ప్రసాద్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.
- . లయన్స్ క్లబ్ ల ద్వారా సేవల పరిధి విస్తృతం చేస్తాం: నిజాముద్దీన్



**నంద్యాల జూలై 30 (రిపబ్లిక్ న్యూస్) :**
రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల తో ఏర్పడిన 316 జె. జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన నిజాముద్దీన్ ను జోనల్ చైర్మన్ గా నియమించారు. గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన విస్తృత సేవలు గుర్తించి నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి, బేతంచర్ల, ఆదోని లయన్స్ క్లబ్బులతో కూడిన జోన్ కు నిజాముద్దీన్ ను చైర్మన్ గా ఎంపిక చేశారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను నిజాముద్దీన్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు లకు ధన్యవాదాలు తెలిపారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# ఏపీ హజ్ యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రం ఏర్పాటు

- కూటమి ప్రభుత్వం ప్రత్యేక వినతితో కేంద్రం నిర్ణయం
- విజయవాడ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు రూ. లక్ష రాష్ట్ర ప్రభుత్వ సహకారం
- హజ్- 2026 కు పకడ్బందీగా ప్రభుత్వం ఏర్పాట్లు
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి జూలై 30( రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2026 వెళ్లే యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అమరావతి లో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ల దుష్టికి ఏపీ హజ్ యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటు అవసరం,ఆవశ్యకతను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వినతిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా హజ్ యాత్రికుల కోసం 17 ఎంబార్కేషన్ కేంద్రాలు ఉన్నాయని, అదనంగా విజయవాడలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుండి హజ్ కు వెళ్లడం జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్లి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. మన రాష్ట్ర యాత్రికులు విజయవాడను ఎన్నుకుంటే మన ప్రభుత్వం వసతులు, సేవల ఏర్పాట్లు మరింత చక్కగా చేయడానికి వీలవుతుందని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే ప్రయాణికులకు విమాన చార్జీల అదనపు భారం రూ.68,000 దాకా పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని విజయవాడ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష మొత్తాన్ని రాయితీగా అందిస్తుందని తెలిపారు. హజ్ -2026 కు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రం నుంచి వెళ్లే యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని, చక్కని వసతులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. లక్ష రాయితీ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# భూ కేటాయింపులలో ప్రభుత్వ మార్గదర్శకాలు పక్కాగా పాటించాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



**సంజామల/నంద్యాల, జూలై 30( రిపబ్లిక్ న్యూస్):**
అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూమి కేటాయింపులు చేసే సందర్భంలో ప్రభుత్వ మార్గదర్శకాలను, నియమ నిబంధనలను పక్కాగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సంజామల మండలం నొస్సం గ్రామంలో ఎకరూన్ కంపెనీకి భూమి కేటాయింపు అంశంలో అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జేసి పర్యటించారు. ఈ సందర్భంగా సదరు కంపెనీ ప్రతిపాదనలు, కేటాయించాల్సిన భూమి విస్తీర్ణం, వాటికి గల సాధ్యాసాధ్యాలు, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఏమిటి, పాటించాల్సిన నియమ నిబంధనలు తదితరాలను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అక్కడి మ్యాపులను కూడా జేసి పరిశీలించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాలకు స్వస్తి పలకాలి..

### జీవన ఎరువులు వాడాలి - ఏవో పవన్ కుమార్




**బండి ఆత్మకూరు,జులై 30, (రిపబ్లిక్ న్యూస్):-**
రసాయన ఎరువులకు స్వస్తి పలికి.. జీవన ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన బండి ఆత్మకూరు మండలం, పెద్ద దేవలాపురం, భోజనం గ్రామల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు. నాణ్యమైన దిగుబడుల కోసం రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువుల వినియోగం వైపు రైతులు దృష్టి సారించాలన్నారు. దీంతో పెట్టుబడి ఖర్చు తగ్గి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనం చేయవచ్చునారు. చిన్న సన్నకారు రైతులు సమూహాలుగా,సహకార బృందాలుగా ఏర్పడి మోనో కల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలకాలన్నారు. ఫలితంగా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని ఏవో తెలిపారు. అన్నదాత సుఖీభవ లబ్ధి కొరకు ఆధార్ బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకోవాలని, ఇనాక్టివ్ ఉన్న అకౌంట్లను వెంటనే వంద రూపాయలు బ్యాంకు ఖాతాలో చెల్లించి ఆక్టివ్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. మండలంలో 102 ఖాతాలు ఇనాక్టీవ్ లో ఉన్నాయని అలాగే 40 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కాలేదని వారి జాబితాను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శన చేశామని, వెంటనే వారు సరి చేసుకోవాలని ఏవో కోరారు. వెటర్నరీ డాక్టర్ అనూష మాట్లాడుతూ రైతులు బ్లాంకెట్ సర్వేలో పాల్గొని రైతులకు పశువర్ధక శాఖ ద్వారా ఎలాంటి పథకాలు కావాలో సర్వేలో తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, అప్సర్, గ్రామ సర్పంచ్ పెద్దన్న రైతులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించండి

- ఎన్పిసిఐ ఖాతాల మ్యాపింగ్ తప్పనిసరిలి
- పెండింగ్ ఈ-కెవైసిని తక్షణం పూర్తి చేయాలి
- అర్హులైన రైతులు.. ఒక్కరు కూడా మిస్ కారాదు అన్నదాత సుఖీభవ అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి
- జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు
- నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, జూలై, 30( రిపబ్లిక్ న్యూస్):-**
అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించుకునేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అన్నదాత సుఖీభవ, యూరియా లభ్యత అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలో ఉన్న రైతులకు ఆర్థిక స్వావలంబన కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేయూత ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07 లక్షల మంది రైతులకు ఉన్నారని, అందులో 1.97 లక్షల మందికి ఈకెవైసి, ఎన్పిసిఐ ఖాతాలు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులకు కూడా వెంటనే ఈకెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబంధించి నగదు లబ్ధి రైతుల ఖాతాలో జమ చేసేలా అనునిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో వివిధ మండలాలలో ఇంకను 2,463 రైతులకు ఈకెవైసి పెండింగ్ ఉన్నాయని తక్షణం వాటిని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ ఇన్ ఆక్టివ్ మరియు నాట్ మ్యాపింగ్ కు సంబంధించి దాదాపు 6వేల మంది ఉన్నారు. స్థానిక బ్యాంకర్ల తో మాట్లాడి ఎక్కడైతే రైతుకు ఖాతా ఉంటుందో ఆ బ్యాంకులో వారి ఆధార్ నంబరు, ఫోన్ నంబరు, ఖాతాకు మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొలిమిగుండ్ల, మిడ్తూరు, ప్యాపిలి, డోన్, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, అవుకు, గోస్పాడు, చాగలమర్రి, పాణ్యం, బనగానపల్లె, రుద్రవరం, సిరివెళ్ల, సంజామల మండలాలలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన బ్యాంకులలో యాక్టివ్ చేయించడంతోపాటు, ఎన్పీసీఐ పోర్టల్ లో డేటా అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 700 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, వాటితోపాటు ఇంకా అదనంగా 1300 మెట్రిక్ టన్నుల యూరియా కూడా జిల్లాకు వస్తోందని, ఇదంతా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా నానో యూరియా పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒక బ్యాగ్ యూరియా అర్థ బాటిల్ నానో యూరియాకు సమానమన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించి నానో యూరియా వినియోగం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కు సంబంధించిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అందజేసే యూరియాల వివరాలను తప్పనిసరిగా ఈ పాస్ యంత్రంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను అందజేసి వారిని ప్రోత్సహించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో జెసి సి. విష్ణు చరణ్, ఆర్డీవోలు తాసిల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, మార్క్ఫెడ్, ఎల్డీఎం, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించండి.


### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.



**నంద్యాల జులై 30 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి నంద్యాల జిల్లా రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సంబంధిత ప్రధాన సమస్యలు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, రైల్వే ప్రయాణికుల సౌకర్యం, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, కేంద్ర రైల్వే శాఖ మంత్రి మా అభ్యర్థనలను పరిగణించి, తగిన పరిష్కారాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారని,రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులు - డీఈవో జనార్దన్ రెడ్డి





**బండి ఆత్మకూరు ,జులై 30, (రిపబ్లిక్ న్యూస్):-** ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ.. తమ బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటు.. ఎల్లప్పుడూ విద్యార్థిలా కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి సూచించారు. జిల్లాస్థాయి రెండవ విడత లీడర్షిప్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ మండలంలోని పార్నపల్లి వద్ద ఉన్న ప్రభాత్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన మూడోరోజు శిక్షణ కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు ఒక నాయకుడు కలిగి ఉండవలసిన లక్షణాలతో మెలగాలన్నారు. తన బృందాన్ని విజయవంతంగా ముందుకు నడిపించడానికి ఆయన ఎంతో సమయస్ఫూర్తితో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. తల్లి, తండ్రి తర్వాత గురువుకు ఉన్నతమైన స్థానం కలిగి ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సమర్థవంతమైన బోధన అందించేందుకు తగిన మెలకువలు పాటించాలని డిఈవో కోరారు. అలాగే విద్యార్థులు, తోటి టీచర్లతో ప్రధానోపాధ్యాయులు ఏ విధంగా ఉండాలనే అంశంపై ఆయన ప్రధానోపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, ప్రత్యామ్నాయ పాఠశాల కోఆర్డినేటర్ ప్రసన్న, ఏపీ మోడల్ స్కూల్ మాస్టర్ ఫెసిలేటర్స్ సయ్యద్ అబ్దుల్ రఫీ, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు,సమగ్ర శిక్ష అభియాన్ డిటిపి గాయత్రి, సీఆర్పీలు వెంకటేశ్వర్లు, నాగరాజు, పిఆర్టిలు ఓబన్నా ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## డా..చంద్రశేఖర శివాచార్య మహా స్వాముల గారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పట్టణంలోని బసవ మండపంలో శ్రావణమాస అనుష్టన మహోత్సవము కార్యక్రమానికి డాంఎంచంద్రశేఖర శివాచార్య మహారాజ్ గారు విచ్చేసిన సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరై మహారాజు గారిని దర్శించుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,మాజీ కౌన్సిలర్ విట్టల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, శివ రాజ్,జంగమ సమాజం సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## చందూర్ గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన బాన్స్ వాడ ఎమ్మెల్యే






**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండల కేంద్రాలలో వచ్చే నెల ఆగస్టు 4వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి అనసూయ సీతక్క గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానున్న చందూర్, మోస్రా మండల సముదాయ భవనాలు, మోస్రా లో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై చందూర్, మోస్రా మండలాల సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు

## మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి వార్డు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారుముఖ గుర్తింపు యాప్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. ఈ ముఖ గుర్తింపు యాప్ తో పెన్షన్లు ఇవ్వడం వల్ల వృద్ధులు, వేలిముద్రలు రాని వారికి ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి నెలా లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం రిలీఫ్ చెక్కును అందజేసిన మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
మెదక్ జిల్లా, అందోల్ నియోజకవర్గం
రేగోడ్ మండలం టీ లింగంపల్లి గ్రామానికి చెందిన దూదేకుల బాబుసాబ్ కు సీఎం ఫండ్ నుండి 30,000 రూపాయల చెక్ ను రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి అందజేశారు

## పటన్ చెరువు నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యక్రమాలలో పాల్గొన్నాను.. నీలం మధు

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
పటాన్చెరు నియోజకవర్గం ఆర్సీపురం పట్టణానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కుమార్ గారి సోదరి మమత మరియు సాయి కిరణ్ గార్ల వివాహా%శీ% బీరంగూడలోని శ్రీ బాలాజీ గార్డెన్స్ లో హాజరై నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశాను..లిపటాన్చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామనికి చెందిన సంగన్నగారి స్వరూప గారి కూతురు దుర్గా మరియు రజినీకాంత్ గార్ల వివాహం నందిగామ స్నేహ ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశాను.లిశేరీలింగంపల్లి నియోజకవర్గం హఫీస్ పెట్ టౌన్ కి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి రవి గారి సోదరుని కుమారుడు రాజేష్ మరియు మనీష గార్ల వివాహం భానూర్ బద్ధం సురేందర్ రెడ్డి గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..





## సంగారెడ్డి జిల్లా లో అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు.. తప్పిన పెను ప్రమాదం





**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్:**సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు ప్రక్కన గుంతలోకి దూసుకెళ్లింది. బుధవారం ఉదయం సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మండలంలోని మక్తక్యాసారం గ్రామానికి వెళ్లి ప్రయాణికులతో తిరిగి వస్తుండగా పెద్దలోడి గ్రామ శివారులో అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లింది. ప్రయాణికులు సురక్షితంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు.అందులో ప్రయాణిస్తున్న సుమారు 60 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ అప్రమత్తతో బస్సును కాలువలో నిలపడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని ప్రయాణికులు పేర్కొన్నారు. కాగా బస్సు నడుపుతున్న డ్రైవర్ కు స్వల్పంగా చేతికి గాయమైనట్టు తెలుస్తుంది. కావున సంబంధిత అధికారులు స్పందించి కొత్త రోడ్లు వెయ్యాలని ప్రభుత్వాని %వీ=్రూా% మండల కన్వీనర్ జంగం విజయ్ ప్రసాద్ మాదిగ బుధవారం డిమాండ్ చేస్తున్నారు.

## అందోల్ నియోజకవర్గంలో ఆగస్ట్ 1, 2 తేదీల్లో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర -ఆరోగ్యశాఖ మంత్రి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
అందోల్ నియోజకవర్గంలో ఆగస్టు ఒకటి, రెండు తేదీల్లో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ పాదయాత్ర జరుగుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అందోల్ ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2వ తేదీన అందోల్ శ్రమదానం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## 3 న, కనక నాం చారమ్మ జాతర



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ జూలై 30**కుప్పం మండలం కంగాంది ప్రాంతంలో పెద్దవంక శ్రీ కనక నా%శీ% చారమ్మ ఆడి 18 ప జాతర ఆగస్టు 3 వ తేదీన వైభవంగా నిర్వహించుచున్న రూ జాతర ఏర్పాట్లు ఏ పి ఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్ పి ఏ ఎస్ మునిరత్నం కడ పీడి వికాస్ మారమ్మత్ అన్ని శాఖలు అధికారులు సమావేశమయ్యారు భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఏ ఎస్ మునిరత్నం కడ పీడి వికాస్ మరమ్మత్ మరియు డి.ఎస్.పి పార్థసారథి మరియు అధికారులు పాల్గొనడం జరిగినది

## విద్యుత్ భారం తగ్గించేందుకు సూర్య ఘర్

### - ప్రత్యేక అధికారి రెహమాన్

**బండి ఆత్మకూరు, జులై 30,( రిపబ్లిక్ న్యూస్) :-** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పతాకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రెహమాన్ తెలిపారు.బుధవారం స్థానిక సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారి కంభగిరి ఆధ్వర్యంలో సూర్య ఘర్ పై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో రామకృష్ణ వేణిలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన ఈ పథకంలో లబ్ధిదారులకు ప్రభుత్వం రాయితీ అందిస్తోందన్నారు. ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారన్నారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారనీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం స్థానిక విద్యుత్ అధికారులను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సహాయకర్యదర్శి గా సాతిని చిరంజీవి ఎన్నిక

**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై31రిపబ్లిక్ న్యూస్**
ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా 4.వ మహాసభల సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా సహాయకర్యదర్శిగా ఎన్నకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్. డిప్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సింలు గారికి,సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ ఉద్దీన్ గారికి, సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్,పి.అశోక్, దత్తు రెడ్డి మరియు ఏఐటీయూసీ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను



## సైలెన్సర్లతో భారీ శబ్దాలు చేసుకుంటూ తిరిగితే చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్

**అనంతపురం క్రైమ్, జులై 30 (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఉక్కుపాదం మోపారు. నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 150 టూవీలర్ల సైలెన్సర్లు, 300 ఆటోల హార్న్ లను స్థానిక క్లాక్ టవర్ సమీపంలో ఎస్పీ బుధవారం రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఒక్కోసారి సాటి వాహన చోదకులు ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్ల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా.. వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్?లపై క్రిమినల్? చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తల్లి దండ్రులు కూడా ఆలోచించాలి.



రూ. 30 వేల విలువ చేసే సైలెన్సర్లు ప్రత్యేకంగా టూవీలర్లకు బిగించుకుంటున్నారంటే ఆ డబ్బు పిల్లలకు ఏవిధంగా వస్తుందో ఆలోచించాలన్నారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు.

### ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేస్తే వీల్ లాక్స్ తో చర్యలు

నగర పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్క్ చేసి ప్రజలకు అసౌకర్యం కల్పిస్తున్నారు. వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తామన్నారు. రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా " వెహికల్ వీల్ లాక్స్ " ఉపయోగిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమన్నారు. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు టూవీలర్ల వల్లేనే




జరుగుతున్నాయన్నారు.అందువలన హెల్మెట్లు ధరించని వారే అధికంగా మృత్యువాత పడుతున్నారన్నారు.
ఈకార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , శ్రీకాంత్ యాదవ్ , శాంతిలాల్ , జగదీష్, ఎస్సై లు శ్రీనివాస్ , రుష్యేంద్రబాబు, ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే అందమైన జీవితం

## ఐసీడీఎస్ పీడీ నాగమణి



**అనంతపురం ఆరోగ్యం, జులై 30(రిపబ్లిక్ న్యూస్):** వైవాహిక బంధం గురించి పెళ్లికి ముందే యువతీ, యువకులు కనీస అవగాహన కలిగి ఉంటేనే అటువంటి వారి వివాహ జీవితం ఆనందంగా ఉంటుందని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. నగరంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆవరణలో గల వన్ స్టాప్(సఖి) సెంటర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రీ మారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ ను పీడీ నాగమణి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైవాహిక బంధంపై సరైన అవగాహన లేకపోవడంతో పెళ్లి తరువాత అనేక బంధాలు తెగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న చిన్న విషయాలను భార్యాభర్తలు భూతద్దంలో చూస్తూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. దంపతుల మధ్య పరస్పర అవగాహన, సర్దుబాటు, ప్రేమ, అభిమానం, ఆప్యాయత ఉండాలన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో దంపతుల మధ్య అటువంటి పరిస్థితులు లేక కాపురాలు కూలిపోతున్నాయని వాపోయారు. అప్పటికే వారికి ఒకరో, ఇద్దరో పిల్లలు పుట్టి ఉంటే వారు తల్లి లేదా తండ్రి ప్రేమకు దూరమవుతున్నారని బాధపడ్డారు. దంపతులు చేసిన పాపాలకు పిల్లలు శిక్ష అనుభవించాల్సి రావడం దురదృష్టకరమన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారిపోయాక.. దంపతులు ఇద్దరూ సంపాదనపరులై.. వారి మధ్య మాట పట్టింపులు పెరిగి, అన్యోన్యత దెబ్బతింటోందని పేర్కొన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గృహ హింస నిరోధక విభాగానికి వచ్చే అనేక కేసుల్లో ఇటువంటి అంశాలే ఉంటున్నాయని తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సఖి కేంద్రాల్లో కొత్తగా ప్రీ మారిటల్ కౌన్సెలింగ్ కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పెళ్ళికి ముందే అమ్మాయి, అబ్బాయిలకు వైవాహిక బంధం గురించి కనీస అవగాహన కల్పించి ఆ తరువాతే పెళ్లి పీటలెక్కేలా వారిలో చైతన్యం తీసుకురానున్నట్లు వెల్లడించారు. పెళ్లి చేసుకోబోయే అమ్మాయి, అబ్బాయిలు తమ కేంద్రానికి వస్తే పెళ్లి గురించి, ఆ తరువాత వచ్చే సమస్యల గురించి వివరిస్తామని చెప్పారు. వీటిని పాటిస్తే.. ప్రతి బంధం జీవితాంతం గట్టిగా నిలుస్తుందని పీడీ తెలిపారు. కార్యక్రమంలో మిషన్ శక్తి జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, సఖి మేనేజర్ శాంతామణి, డీసీసీ విభాగం లీగల్ కౌన్సిలర్ నర్మద, సోషల్ కౌన్సిలర్ ఉమా, సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి





**అనంతపురం రాప్తాడు, జులై 30(రిపబ్లిక్ న్యూస్):** అధైర్య పడకండి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, మీ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా ఇచ్చారు.రాప్తాడు మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చిగిచేర్ల ముత్యాలమ్మ, చిగిచెర్ల నారాయణరెడ్డి దంపతులను టిడిపి నాయకులు గంగలకుంట గ్రామ పొలంలో భూ తగాదా విషయంపై గత మే నెల 17వ తేదీన వారి పొలంలోనే వారిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన విషయం విధితమే. అప్పట్లో కుటుంబ సభ్యులను తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. బుధవారం ఆయన రాప్తాడు లో నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోజు వారి పొలంలో జరిగిన ఘటన గురించి మృతుడు నారాయణరెడ్డి కుమారుడు ప్రదీప్ కుమార్ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. దీంతో ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా పొలంలోనే మా అమ్మా, నాన్నను అత్యంత కిరాతకంగా టిడిపి నాయకులు హత్య చేశారని వాపోయాడు. మాకు ఎవరు లేరని మాకు మీరే న్యాయం చేయాలని కోరారు. స్పందించిన తోదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడు. తప్పకుండా మీకు న్యాయం జరిగేంత వరకు చట్టమైన పోరాటం చేస్తానని హామీ ఇచ్చాడు. అదేవిధంగా నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని స్థానిక మండల వైఎస్ఆర్సిపి నాయకులకు సూచించాడు.

# పంటల సాగులో జీవన ఎరువులు వాడాలి




**మహానంది, జూలై 30, (రిపబ్లిక్ న్యూస్):** పంటల సాగులో రసాయనిక ఎరువులను తగ్గించి జీవన ఎరువులు వాడాలని మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మసీదుపురం, అయ్యన్ననగర్ గ్రామాల్లో జరిగిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు భూసారం నశింపజేస్తాయని, జీవన ఎరువులతో మట్టికి జీవం వచ్చి దిగుబడులు మెరుగవుతాయని తెలిపారు. యూరియా స్థానంలో నానో యూరియా వాడితే మంచి ప్రయోజనాలు ఉంటాయన్నారు. పంటలకు భీమా చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు.

# శ్రీశైలం నుంచి మహానందికి బదిలీ

**మహానంది, జూలై 30, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ శ్రీశైలం దేవస్థానానికి బదిలీపై వెళ్లిన హరినాథ్ ను తిరిగి మహానంది దేవస్థానికి బదిలీ చేస్తూ దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ చంద్రకుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా హరినాథ్ శ్రీశైలం ఆలయానికి వెళ్లారు. అయితే ఆయన ఆగస్టు నెలలో పదవీ విరమణ అవుతుండడంతో తిరిగి మాతృ సంస్థకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్త పరిశ్రమల స్థాపన

## పెండింగ్ అప్లికేషన్లను త్వరతిగతిన పరిష్కరించండి -జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్.

**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, జులై 30 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా



ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.
పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాలన్నారు.
సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది.
పెట్టుబడి రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 120 లక్షలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకు రూ.11.91 లక్షలు మరియు విద్యుత్ రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 51,950 మంజూరు చేశారు.జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులును విజయవంతగా నిర్వయించాలని కలెక్టర్ గారు ఆదేశించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

# హత్య కేసులో ఒకరికి యావజ్జీవ శిక్ష

## మరొకరికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష

### నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్న పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, జులై 30, (రిపబ్లిక్ న్యూస్):** రాత్రి నంద్యాల-గిద్దలూరు రోడ్డులోని మానసిక వికలాంగుల స్కూల్ సమీపంలోని సుబ్బయ్యకుంట, గోపవరం గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు 40 ఏళ్ల వయస్సు గల ఒక వ్యక్తిని హత్య చేసి, జమ్మూ పొదల్లో పడి దహనం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మహానంది మండలం, గోపవరం గ్రామం విఆర్ఓ వెంకట నారాయణ 05.08.15 రాత్రి 8 గంటలకు, మహానంది పోలీస్ స్టేషన్ కు వచ్చి సంఘటన గురించి ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేయడమైనది. దర్యాప్తు అధికారి జమ్ములో కాలిన మృతుడి వివరాలు విచారించగా మృతుడు పేరు కౌడికె.బసవరాజు కొలిమిగుండ్ల గ్రామము, మండలం బనగానపల్లిలో న్యాయవాదిగా జీవనం చేయుచున్నాడని కనుగొనడం జరిగింది. మృతుడు, మొదటి ముద్దాయి అయిన బొడ్డు. సుజాత తో అక్రమ సంబంధం కలిగి ఉండి వారు ఇరువురు రహస్యంగా ఉన్న వీడియో మృతుడు మొబైల్ ఫోన్ లో ఉండటం వలన ఏ1 బొడ్డు సుజాతను కోరిక తీర్చమని మృతుడు అడుగుతున్నందున ఏ1 బొడ్డు సుజాత మృతుడు కౌడికె.బసవరాజును చంపి మొబైల్ ఫోన్ లో ఉన్న అశ్లీల వీడియో ను తీసివెయ్యాలి అనే ఉద్దేశ్యంతో ఏ2 బలిజ సాయన్న నాగరాజు, ఏ3 వెంకటపురం నాగేంద్ర, ఏ4 ఇల్లూరి వెంకట రెడ్డితో కలసి 04.08.2015 వ తేదిన రాత్రి ముద్దాయిలు మృతుడు ను కార్ లో బనగానపల్లె లో ఎక్కించుకొని కూల్ డ్రింక్ లో సైనాడ్ ను కలిపి తాపి చంపి అదే రోజు రాత్రి నంద్యాల-గిద్దలూరు రోడ్డులోని గోపవరం



గ్రామం సుబ్బయ్యకుంట దగ్గర హత్య చేసి, జమ్మూ పొదల్లో పడి దహనం చేశారు. మృతుడు దగ్గర నుండి ఒక బంగారు గొలుసు, బంగారు ఉంగరం, ఏటీఎం కార్డు చోరీకి పాల్పడ్డారు. ఈ కేసులో దర్యాప్తులో భాగంగా అప్పటి నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ 21.08.2015న నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేసారు. ఈ కేసులో దర్యాప్తులో భాగంగా అప్పటి నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళిధర్ రెడ్డి 10.10.2015న నిందితుడు ఏ3 అరెస్టు చేసి రిమాండ్ చేశారు. 14.10.2017 వ తేదిన గౌరవనీయ కోర్టు లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు. సదరు కేసు పై విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో బుధవారం నంద్యాలలోని 3వ మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి అమ్మన్న రాజ వారు మర్డర్ కేసులో తీర్పును ప్రకటించారు. నిందితుడు ఏ2 కి జీవిత ఖైదు, రూ. 1000 జరిమాన విధించబడింది. %ూ%3 కి 7 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ. 500 జరిమానా విధించబడింది. ఏ1 ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న పక్షవాత రోగి కాబట్టి ఏ1 కి సంబంధించిన తీర్పు పెండింగ్‌లో ఉంది. ఏ4 మరణించాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల సబ్ డివిసన్ ఏఎస్పీ కుమారి మంద జావళి నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మర్డర్ కేసులో ముద్దాయిలకు గౌరవ కోర్ట్ లో ఏ2 కి యావజ్జీవకరాగార శిక్ష, ఏ3కి 7 సంవత్సరాల జైలు శిక్ష లో కీలక పాత్ర పోషి%శీ%చిన మహానంది పోలీస్ స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

# బాబు హామీలన్నీ గాలి మూటలే

### అక్రమ కేసులకు భయపడం

### చట్టపరంగా ముందుకెళ్తాం

### మోసం చేయడం బాబు నైజం

### రౌడీ రాజ్యాంగాన్ని అంతమొందించే రోజులు దగ్గర్లోనే..

### వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం




**అనంతపురం రాప్తాడు, జులై 30(రిపబ్లిక్ న్యూస్):** రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో పరిటాల కుటుంబ సభ్యులు, బంధువులను దేవర దున్నపోతుల్లా వదిలారు..!
పందికొక్కుల్లా దోచుకునేందుకు వాళ్ల నాయన గంటా..! అని హెచ్చరించారు."బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో రాప్తాడు మాజీ



ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అన్ని గాలి మూటలేనని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ మండిపడ్డారు. "చెప్పిన హామీలు చెప్పకుండా మోసం చేయడం చంద్రబాబు నైజం" అని ఆయన విమర్శించారు.
"అక్రమ కేసులకు భయపడేది లేదు. చట్టపరంగా ముందుకెళ్తాం. రాప్తాడులో రౌడీ రాజ్యాంగాన్ని అంతమొందించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని ఆయన స్పష్టం చేశారు.చంద్రబాబు నాయడు పై మోసం గ్యారంటీ అంటూ నిర్వహించిన "బాబు



షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మంజూరైన అన్ని గృహాలను
# 100 శాతం పూర్తి చేయాల్సిందే

## సమన్వయం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### రాష్ట్ర గృహనిర్మాణ, ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**అనంతపురం కళ్యాణదుర్గం,జులై 30 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో మంజూరైన అన్ని గృహాలను ప్రణాళికా బద్ధంగా వేగవంతం చేసి ఖచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని రాష్ట్ర గృహనిర్మాణ, ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజావేదిక)లో బుధవారం సాయంత్రం జిల్లాలోని, కళ్యాణదుర్గం నియోజకవర్గం - గృహ నిర్మాణంపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, హౌసింగ్ ఎండితో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ , ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ .. జిల్లాలో పీఎంఏవై 1.0 కింద 74,489 గృహాలను మంజూరు చేయడం జరగగా, ఇప్పటివరకు 38,762 ఇళ్లను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 35,727 ఇళ్లను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఇళ్లను పూర్తి చేసేందుకు డిసెంబర్ వరకు సమయం ఉందని, అప్పటిలోపు మంజూరైన ప్రతి ఒక్కరి ఇళ్లను పూర్తి చేయాలని, లేకపోతే ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఇళ్ల గడువు గతేడాదే ముగిసిపోగా, కేంద్రంతో మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే డిసెంబర్ వరకు గడప పొడిగించడం జరిగిందని, అప్పటిలోపు ప్రణాళికాబద్ధంగా ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఆయా తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రతినెల సమావేశం పెట్టుకొని ఇళ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి స్థలం ఇచ్చింది ఇల్లు కట్టుకోవడానికేనని.. ఇల్లు కట్టుకోకపోతే రద్దు చేస్తామని నోటీసులు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.

**కళ్యాణదుర్గం నియోజకవర్గ సమీక్ష**

నియోజకవర్గంలో ఐదు మండలాలు, ఒక మున్సిపాలిటీ ఉండగా, మొత్తం 7,825 ఇల్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 4,052 ఇళ్లు పూర్తి కావడం జరిగిందని, ఇందుకోసం 98.51 కోట్ల రూపాయలను ఖర్చు చేశారన్నారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైతే బ్యాంక్ మేనేజర్ లతో మాట్లాడి అదనపు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేయాలన్నారు. పునాది నుండి ఆర్సి వరకు నిర్మాణాలపై దృష్టి పెట్టాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఎక్కడెక్కడ అయితే ఇంటి పట్టాలు ఇవ్వాలో అక్కడ ఇవ్వాలని సూచించారు. కాంట్రాక్టర్లకు మెటీరియల్ ఎక్కువ ఇచ్చి ఉంటే వారి నుంచి రికవరీ చేయాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు హౌసింగ్, రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ గృహ నిర్మాణంలో ఒకటికి రెండుసార్లు



అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో లబ్ధిదారులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత తాను కూడా తీసుకుంటానన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అధికారులు కలిసికట్టుగా ముందుకు వెళ్లి నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలాల కోసం అవసరమైన భూమిని సేకరించి ఇవ్వాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ ఎండి శివప్రసాద్, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్లు బాలకిషన్, భాస్కర్, సుమతి, ఈశ్వరమ్మ, శ్రీనివాసులు, ఈఈ శ్రీమన్నారాయణ, ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం రూ. 8700 కోట్లతో అమలు

## నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్య సాయి బుక్కపట్నం, జులై 30(రిపబ్లిక్ న్యూస్):** పేద విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా రూ.8700 కోట్ల ను తల్లి ఖాతాలో జమ చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం కృష్ణాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన అప్ప స్వామి నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గం లోనీ అన్ని గ్రామాల్లో గుంతలు లేని రహదారులగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. నియోజవర్గం లో సుమారు రూ.26కోట్లతో 610 సీసీ రోడ్లను నిర్మించామని అన్నారు.ప్రజల కష్టాలను అలకించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని గుర్తు చేశారు. భగవాన్ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని , వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకాన్ని ఒకరికి మాత్రమే పరిమితం చేశారని తల్లి ప్రేమ అందరికీ పంచాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు తల్లి ఖాతాలో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి మంచి పథకం లేదని కేవలం ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే అమలవుతొందని వెల్లడించారు.ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు తొలివిడత 7000 రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులకు కృష్ణా జిల్లాలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో పుట్టపర్తి నియోజవర్గాన్ని అభివృద్ధి లో అగ్రభాగాన నిలబెడతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడే పేదల పార్టీని పేర్కొన్నారు. పేదలకు ఐదు రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 378 కోట్లతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి నేతృతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా సమగ్ర త్రాగినీటి పథకాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. పార్టీకి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అందుకు ఉదాహరణగా సహకార సొసైటీ చైర్మన్ గా అప్ప స్వామి నాయుడు, డైరెక్టర్లుగా ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి లకు నామినేటెడ్ పోస్టులు లభించాయని గుర్తు చేశారు. పార్టీకి పనిచేసిన వారికే కట్టం కడతామని పక్కన పెట్టి తీరుతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ ప్రాంత ప్రజలకు నా ఊపిరి ఉన్నంతవరకు సేవ చేస్తానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు డైరెక్టర్లు ఆంజనేయులు శ్రీనివాసరెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా శాలువ తో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇటీవల గసికవారిపల్లికి చెందిన రైతు దేరంగుల వెంకటరమణ ప్రమాద శావత్తు మృతి చెందడంతో బీమా కంపెనీ నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయలను సొసైటీ బ్యాంకు ద్వారా ఆర్థిక చెక్కును వెంకటరమణ భార్య దేరంగుల చెన్నమ్మకు ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి , మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గంగాధర్ సొసైటీ సీఈవో రామాంజనేయులు బుక్కపట్నం సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ , గూనీపల్లి సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు సయ్యద్ బాషా, పాముదుర్తి సర్పంచ్ కృష్ణమూర్తి, కృష్ణాపురం మాజీ సర్పంచ్ నారాయణస్వామి, నరేష్, చంద్రశేఖర్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ



కృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కృష్ణాపురం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అక్కడే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యులు సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు వస్తున్న రోగుల సంఖ్యను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నిల్వ ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పిలుపు







**అనంతపురం అర్బన్, జులై 30(రిపబ్లిక్ న్యూస్):** కార్యకర్తలు ముందు లక్ష్యాన్ని నిర్దేశించారు. స్థానిక ఎన్నికల్లో సాధారణ కార్యకర్తలు అసాధారణ ప్రతిభ ను చూపిస్తూ బిజెపి గెలుపు కోసం పోరాడాలన్నారు.నగరంలోని స్థానిక లలిత కళాపరిషత్ లో విస్తృత కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ... బిజెపి శ్రేణులు ప్రజల ఇంటి తలుపు తట్టి మీ ఇంటికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చారని చెప్పాలన్నారు. నరేంద్ర మోడీ ఏవిధంగా వచ్చారంటే గ్రామాలకు గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్లు వేయడం ద్వారా, రైల్వే స్టేషన్ లు అభివృద్ధి ద్వారా వచ్చారని తెలియజేశారు.అదేవిధంగా ప్రతి ఇంటి కి రేషన్ ఉచిత బియ్యం, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులు వద్ద కు, ప్రతి ఇంటి కి గ్యాస్, బ్యాంకు ఖాతాలు ఏర్పాటు ద్వారా ప్రతి ఒక్కరిని నరేంద్ర మోడీ కలిసారన్న విషయం వివరించాలన్నారు.అనంతపురం అభివృద్ధి కి బిజెపి మరింత ప్రయత్నం చేస్తుందన్నారు.దక్షిణ భారతదేశంలో తొలిసారిగా కిసాన్ రైలు ను అనంతపురం నుండి ప్రారంభించి న విషయం గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం లో ఎన్ డి ఎ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ అభివృద్ధి ప్రారంభం అయిందన్నారు.కేంద్రీయ విద్యాలయ ఏర్పాటు వంటి అంశాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, సంధి రెడ్డి శ్రీనివాసులు, అంకాల రెడ్డి, చిరంజీవి రెడ్డి, పార్థసారథి, కాపు రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, శశి భూషణ్, పార్టీ శ్రేణులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన రాకేష్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ జనసేన పార్టీ నాయకులు





**రాయికల్. జూలై 30.( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నెమూరి శంకర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ పడాల ప్రసాద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం, వంకాయగూడెం గ్రామంలో19- 07- 2025 రోజు విద్యుత్ షాక్ తో కాలం చేసిన మూల రాకేష్ గౌడ్ గారి కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులురాకేష్ గారి దశ దినకర్మ సందర్భం గా వారి కుటుంబసభ్యులకు జనసేన నాయకులు వారి కుటుంబ సభ్యుల్ని కలిసి పరామర్శించడం జరిగింది, వారికి తెలంగాణ రాష్ట్ర తెలంగాణ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అందరూ కలిసి 51,500/- రూపాయలు.. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి.. వారికి ఆక్టివ్ మెంబర్ ఇన్సూరెన్స్ 5 లక్షలు కూడా తొందరగా వచ్చేటట్లు చూస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి %=ఖ% సాగర్ గారు వీడియో కాల్ లో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు జనార్ధన్ న్యాంతాబాద్, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ , మాయ రమేష్, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ తగరపు శ్రీనివాస్, వోడ్నాల రామారావు చిట్టి ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ట్రాఫికింగ్ వ్యతిరేకంగా కర్నూలు రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం

**- బాధితులను రక్షించడంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలి**

**: సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జుబైదా బేగం**





**కర్నూలు, జూలై 30.( రిపబ్లిక్ న్యూస్)** “ట్రాఫికింగ్‌కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ఇది మానవ హక్కుల ఉల్లంఘన. ఈ దౌర్జన్యాన్ని అరికట్టేందుకు సమాజం ముందుకు రావాలి” అని కర్నూలు జిల్లా బాలల సంక్షేమ కమిటీ (CWC) చైర్‌పర్సన్ జుబైదా బేగం పిలుపునిచ్చారు. వరల్డ్ డే అగైనెస్ట్ ట్రాఫికింగ్ సందర్భంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో “యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్” ప్రాజెక్టు కింద కోనేర్ (CONARE) సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి డబ్ల్యు సి చైర్‌పర్సన్ జుబైదా బేగం మాట్లాడుతూ ట్రాఫికింగ్ అనేది ఒక సంఘటిత నేరంగా వర్ణించారు, “బాధితులను రక్షించేందుకు, సమాజం చేతులెత్తేయకూడదు. మానవ అక్రమ రవాణాను పూర్తిగా అంతమొందించేందుకు ఐక్యంగా పని చేయాలి” అన్నారు.

కర్నూలు రైల్వేస్టేషన్ స్టేషన్ మాస్టర్ శేషపాణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాలలో ట్రాఫికింగ్ ఎక్కువగా జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారం 139, 1098 లేదా 100 నంబర్లకు తెలియజేయవచ్చని చెప్పారు.యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ 2025 సంవత్సరానికి థీమ్ “మానవ అక్రమ రవాణా ఒక సంఘటిత నేరం %-% దౌర్జన్యాన్ని ముగించాలి.” అని అన్నారు. కర్నూలు జిల్లా ట్రాఫికింగ్ నుండి పూర్తిగా విముక్తి పొందే దిశగా ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందడుగు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ మధుసుధాకర్, స్టేషన్ మాస్టర్ శేషఫణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మున్నాజి రావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శేషన్న, సమీర్, జీఆర్పీ రైటర్ మాధవ్ స్వామి, చైల్డ్ హెల్ప్‌లైన్ -1098 ఇంచార్జ్ సుంకన్న, డీసీపీయూ సభ్యులు నాగేశ్వరరావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.